# తెలుగురాష్ట్రం

APTEL/2016/66202

తెలుగు దినపత్రిక






అమలాపురం | సంపుటి : 10 సంచిక : 38 | ఎడిటర్ : ఎ. రాజశేఖర్ | ఆదివారం 30 మార్చి 2025 | పేజీలు 8 వెల : 5/-


published : Amalapuram Vol:10 Issue : 38 30-03-2025 Editor : A.RAJASEKHAR Pages : 8 Rs: 5/-


## హీటెక్కిన ఆంధ్రప్రదేశ్..

### 42 డిగ్రీలు దాటిన ఉష్ణోగ్రతలు

అమరావతి మార్చి 29 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)

ఎపిలో ఎండలు మండుతున్నాయి. శనివారం రాష్ట్ర వ్యాప్తంగా 35 మండలాల్లో తీవ్ర వడగాలులు వీచే అవకాశం ఉందని, 223 మండలాల్లో ఓ మోస్తరు వడగాలులు వీస్తాయని వాతావరణ శాఖ వెల్లడించింది. ఈ రోజు శ్రీకాకుళం జిల్లా -6, విజయనగరం-9, పార్వతీపురంమన్యం -12, అల్లూరి సీతరామరాజు-3, కాకినాడ-3, తూర్పుగోదావరి-2 మండలాల్లో తీవ్రవడగాలులు (35) ప్రభావం చూపే అవకాశం ఉంది. రేపు ఆదివారం 85 మండలాల్లో వడగాలులు వీచేందుకు అవకాశం ఉందని ఎపి విపత్తు నిర్వహణ సంస్థ హెచ్చరించింది. నేడు రాష్ట్ర వ్యాప్తంగా 15 మండలాల్లో తీవ్ర వడగాలులు, 90 మండలాల్లో వడగాలులు వీచే అవకాశం ఉంది. శుక్రవారం ప్రకాశం జిల్లా తాటిచెర్ల, వైఎస్సార్ జిల్లా కమలాపురంలో అత్యధికంగా 42.6 డిగ్రీలు ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. నంద్యాల జిల్లా ఆలమూరులో 42.5 డిగ్రీలు, తిరుపతి జిల్లా వెంకటగిరిలో 42.2 డిగ్రీలు, అనకాపల్లి జిల్లా రావికమతంలో 42.1 డిగ్రీలు, అన్నమయ్య జిల్లా వతలూరులో 42 డిగ్రీలు, అనంతపురం జిల్లా గుంతకల్లు, పల్నాడు జిల్లా నడిగడ్డలో 41.9 డిగ్రీలు, విజయనగరం జిల్లా నెలివాడలో 41.8 డిగ్రీలు, నెల్లూరు జిల్లా నెల్లూరుపాలెంలో 41.5 డిగ్రీలు, చిత్తూరు జిల్లా నగరి, కర్నూలు జిల్లా ఉలిందకొండలో 41.1 డిగ్రీ



చొప్పున అధిక ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. అలాగే నిన్న 181 ప్రాంతాల్లో 40 డిగ్రీలకు పైగా ఉష్ణోగ్రతలు రికార్డు మోత మోగించాయి. 150కి పైగా మండలాల్లో 40 డిగ్రీలు దాటిన ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి.




## తెలుగువారు ఉన్నంత వరకు తెదేపా ఉంటుంది

### చంద్రబాబు

అమరావతి మార్చి 29 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)

**ఒక మహనీయుడి విజన్ తెలుగు దేశం పార్టీ అని ఏపీ సీఎం, తెదేపా అధినేత చంద్రబాబు అన్నారు. ఆదర్శం కోసం పుట్టిన పార్టీ తమదని పేర్కొన్నారు. తెదేపా కేంద్ర కార్యాలయంలో పార్టీ 43వ ఆవిర్భావ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొని చంద్రబాబు మాట్లాడారు.**

"పార్టీ పెట్టి 9 నెలల్లో అధికారం దక్కించుకున్న ఏకైక పార్టీ తెదేపా. పేదల సంక్షేమానికి నాంది పలికిన మహానుభావుడు ఎన్టీఆర్. పార్టీకి మనమంతా వారసులం మాత్రమే.. పెత్తందారులం కాదు. నేను కూడా పార్టీకి అధ్యక్షుణ్ని.. టీమ్ లీడర్‌ను మాత్రమే. ప్రతి కార్యకర్తకు న్యాయం చేయాలి. తెలుగువారు ఉన్నంత వరకు

- తరువాయి 2లో..



## ఏప్రిల్ మొదటివారంలో మెగా డీఎస్సీ నోటిఫికేషన్




అమరావతి మార్చి 29 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)

వచ్చే పది రోజుల్లో మెగా డీఎస్సీ నోటిఫికేషన్ వస్తుందని, టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ స్పష్టం చేశారు. టిడిపి పార్టీ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా శనివారం మంగళగిరిలో పార్టీ

- తరువాయి 2లో..





పాఠకులకు, ప్రకటన కర్తలకు శ్రీ విశ్వావసు నామ సంవత్సర ఉగాది శుభాకాంక్షలు.
పండగ సందర్భంగా ఆదివారం కార్యాలయానికి శెలవు.

తెలుగురాష్ట్రం ఎడిటర్

## ఉలిక్కిపడిన భాగ్యనగరం ... కింగ్స్ ప్యాలెస్‌లో కాల్పుల కలకలం

అమరావతి మార్చి 29 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)

మరోసారి భాగ్యనగరం ఉలిక్కిపడింది. శనివారం మధ్యాహ్నం 2 గంటల సమయంలో గుడిమల్కాపూర్‌లోని కింగ్స్ ప్యాలెస్‌లో 'ఆనం మీర్జా' ఎక్స్‌పో జరుగుతోంది. ప్రదర్శనలో ఇద్దరు దుకాణదారుల మధ్య వాగ్వాదం జరిగింది. ఈ క్రమంలోనే వారిలో ఒక దుకాణదారుడు గాల్లోకి కాల్పులు జరిపాడు. దీంతో ఎక్స్‌పోకు వచ్చిన సందర్శకులంతా అక్కడి నుంచి భయంతో బయటకు పరుగులు తీశారు. ఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు.. గాల్లోకి కాల్పులు జరిపిన వ్యక్తిని అరెస్టు చేశారు. నిందితుడు రెండు రౌండ్లు గాల్లో కాల్పులు జరిపినట్లు పోలీసులు నిర్ధారించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.



## ఏపీలో 51 కరువు మండలాలు గుర్తింపు

అమరావతి మార్చి 29 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)

ఏపీలోని 51 కరువు మండలాలు ఉన్నట్లు అధికారులు గుర్తించారు. తీవ్ర ఎండలు, వాతావరణ పరిస్థితుల నేపథ్యంలో కరువు మండలాలను గుర్తించాలని అధికారులను ప్రభుత్వం అదేశించింది. ఆయా మండలాల్లో పర్యటించిన అధికారులు కరువు పరిస్థితులను అధ్యయనం చేశారు. మొత్తం రాష్ట్రవ్యాప్తంగా 51 మండలాల్లో కరువు ఉన్నట్లు అంచనా వేశారు. సాంకేతికత ఆధారంగా కరువు మండలాలపై కలెక్టర్లు నివేదికలు తయారు చేశారు. అనంతరం ప్రభుత్వానికి అందజేశారు. దీంతో కరువు మండలాలపై ప్రభుత్వం త్వరలోనే జాబితాను విడుదల చేయనుంది. కాగా, ఈ సంవత్సరం రబీలో లోటు వర్షపాతం నమోదు అయింది. సరైన సమయంలో వర్షాలు పడలేదు. పంటల దిగుబడులు సైతం చాలా తగ్గిపోయాయి. రబీ సీజన్ ముగిసిన నేపథ్యంలో కరువు పరిస్థితులపై అధికారులను ప్రభుత్వం నివేదికలు కోరింది. పంటల సాగు విస్తీర్ణం, దిగుబడి, వర్షపాతం నమోదు, భూమిలో తేమశాతం, భూగర్భజలాల పరిస్థితి వంటి కేంద్రప్రభుత్వ మార్గదర్శకాల అనుగుణంగా కరువు మండలాలను అధికారులు ఎంపిక చేశారు. మొత్తం 51 మండలాల్లో కరువు పరిస్థితులు ఉన్నట్లు నివేదికలు రెడీ చేసి ప్రభుత్వానికి అందజేశారు. దీంతో కరువు మండలాలపై ప్రభుత్వం త్వరలోనే జాబితాను విడుదల చేయనుంది.



## కుప్పంలో రంజాన్ విందులో పాల్గొన్న భువనేశ్వరి

రామకుప్పం మార్చి 29 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)

కుప్పంలో రంజాన్ విందులో పాల్గొన్న భువనేశ్వరి తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబు నాయుడు సతీమణి నారా భువనేశ్వరి తొలిసారిగా కుప్పంలో జరిగిన రంజాన్ ఇఫ్తార్ విందులో పాల్గొన్నారు. ముస్లిం సోదరులకు రంజాన్ మాసం ఎంతో పవిత్రమైందని, ఇలాంటి పవిత్రమైన సందర్భంలో పాల్గొనడం తనకు ఆనందాన్ని కలిగించిందని ఆమె తెలిపారు. ఈ సందర్భంగా భువనేశ్వరి మాట్లాడుతూ, ఇది తన మొదటి ఇఫ్తార్ విందు అని, గుడికి వెళ్లినప్పుడు కలిగే పవిత్ర భావనలాగే ఈ అనుభూతి కూడా ప్రత్యేకంగా అనిపించిందని తెలిపారు. ముస్లిం సోదరులు చేసే ప్రార్థనలు వినడం ద్వారా ఓ ఆధ్యాత్మిక అనుభూతి కలిగిందని, ఇది తమంతట తాము ఉల్లాసభరితంగా అనిపించే అనుభవమని పేర్కొన్నారు. కుప్పంలో ఈ కార్యక్రమంలో పాల్గొనడం మరింత ప్రత్యేకమైందని, అల్లాహ్ అందరినీ కాపాడాలని, అందరికీ శాంతి ప్రసాదించాలని ప్రార్థిస్తున్నానని ఆమె తెలిపారు. కుప్పంలో రంఈ సందర్భంగా విలేకరులు భువనేశ్వరిలో గత ప్రభుత్వాల ముస్లింల సంక్షేమానికి తీసుకున్న చర్యలను కొత్త ప్రభుత్వం కొనసాగిస్తుందా అని ప్రశ్నించగా, ఆమె కూటమి ప్రభుత్వం అన్ని కులాలు, మతాలకు సమాన న్యాయం చేస్తుందని స్పష్టంగా తెలియజేశారు. ప్రతి ఒక్కరి నమ్మకాలను గౌరవిస్తూ, సమాజంలో ఐక్యతను పెంపొందించే విధంగా పాలన కొనసాగిస్తామని భరోసా ఇచ్చారు. అన్ని మతాల సంప్రదాయాలను గౌరవిస్తూ, ప్రజల సంక్షేమం కోసం పథకాలను అమలు చేస్తామని ఆమె పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు రాజకీయ ప్రముఖులు, ముస్లిం భక్తులు పాల్గొని ఐక్యతకు నిదర్శనంగా నిలిచారు. భువనేశ్వరి సందేశం మతసామరస్యానికి ప్రతీకగా మారిందని పలువురు అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమం ప్రజల మధ్య మతపరమైన ఐక్యతను పెంపొందించడంలో కీలక పాత్ర పోషించిందని విశ్లేషకులు అంటున్నారు.



తెలుగురాష్ట్రం దినపత్రిక

## సంపాదకీయం

# అ'న్యాయం'!

అన్యాయం, అవమానం ఎదురైనప్పుడు న్యాయం కోసం న్యాయస్థానాలను ఆశ్రయించటం, ఏళ్ల తరబడి ఉపశమనం కోసం ఎదురుచూడడం సహజం. కానీ, న్యాయం దొరుకుతుందని ఆశించిన చోట నుంచి అన్యాయానికి మించిన అన్యాయంగా వ్యాఖ్యలు వినాల్సి వస్తే %ూ%? జరిగిన అవమానం నుంచి తేరుకోవటానికి కాస్తయినా ఊరట దక్కకపోగ్గా, గాయం మరింత రేగేలా తీర్పులు వినాల్సి వస్తే ..? అదెంత దారుణం! ఎంత అవమానకరం! నిందితులకు పెద్ద శిక్షలు వేసేంత నేర తీవ్రతో, సాక్ష్యాధారాలో లేకపోతే లేకపోవొచ్చు. అందులో దర్యాప్తు సంస్థల లోపమూ ఉండొచ్చు. అత్యాచార యత్నానికి గురై అవమాన భారంతో తల్లడిల్లే బాధితుల పట్ల, వారి మానసిక స్థితి పట్ల కోర్టులు కనీసంలో కనీసమైన మానవీయ స్పందన కనపరచాలి. సున్నితాంశాలను అంతే సున్నితంగా పట్టించుకోవాలి. ఈ సహజ మానవీయ ప్రవర్తన కొంతమంది న్యాయమూర్తుల్లో లోపిస్తుందని, ఇది బాధాకరమని సర్వోన్నత న్యాయస్థానం మొన్నటి అలహాబాద్ హైకోర్టు తీర్పు విషయంలో కరాఖండిగా వ్యాఖ్యానించటం హర్షనీయం.

2021 నవంబరులో ఉత్తరప్రదేశ్‌లోని కనగంజ్ ప్రాంతానికి ఒక మహిళ తన 11 ఏళ్ల బాలికతో వెళుతున్నప్పుడు ఇద్దరు యువకులు బైకుపై వచ్చి, బాలికను ఇంటివద్ద దింపుతామని తమ వెంట తీసుకెళ్లారు. మార్గమధ్యలో బాలిక ఛాతిపై చేతులు వేసి, అసభ్యంగా ప్రవర్తించారు. కల్వర్టు వద్దకు లాక్కెళ్లి, పైజామాను లాగుతున్నప్పుడు బాలిక పెద్దగా కేకలు వేయడంతో స్థానికుల రాకను గమనించి, ఆ యువకులు పరారయ్యారు. తల్లి ఫిర్యాదు మేరకు నిందితులపై సెక్షన్ 376, పోక్సో చట్టంలోని సెక్షన్ 18 కింద కేసు పెట్టారు. ఈ కేసు అలహాబాద్ హైకోర్టు ముందుకు వచ్చినప్పుడు– జస్టిస్ రామ్ మనోహర్ నారాయణ్ మిశ్రా ఈనెల 17వ తేదీన వివాదాస్పదమైన తీర్పు వినిపించారు. బాలిక ఛాతిపై చేతులు వేయడం, పైజామా లాగటం అత్యాచారయత్నంగా పరిగణించలేమంటూ కేసు కొట్టేశారు. దీనిపై దేశవ్యాప్తంగా తీవ్ర నిరసనలు, అభ్యంతరాలు వ్యక్తమయ్యాయి. 'విరు ద విమెన్ ఆఫ్ ఇండియా' అన్న సంస్థ సవాలు చేయటంతో సుప్రీంకోర్టు వెంటనే జోక్యం చేసుకొని, తీర్పుపై స్టే విధించింది. ఈ సందర్భంగా జస్టిస్ బిఆర్ గవారు, జస్టిస్ అగస్టీన్ జార్జ్ లతో కూడిన ధర్మాసనం చాలా ఘాటు వ్యాఖ్యలు చేసింది. "ఇది సున్నితత్వం లోపించిన తీర్పు. తీర్పు రాసిన వ్యక్తి సున్నితత్వ లోపానికి ఇది నిదర్శనం." అని పేర్కొంది. దీనిపై స్పందించాలని కేంద్ర ప్రభుత్వానికి, ఉత్తరప్రదేశ్ ప్రభుత్వానికి నోటీసులు ఇచ్చింది.

రాష్ట్ర హైకోర్టుల నుంచి ఇలాంటి సున్నితత్వం లోపించిన తీర్పు రావడం ఇదే మొదటిసారి కాదు. 2021 ఫిబ్రవరిలో బాంబే హైకోర్టు అదనపు న్యాయమూర్తి జస్టిస్ పుష్ప దాదాపుగా ఇలాంటి తీర్పే ఇచ్చారు. 'నేరుగా బాలిక శరీరంపై కాక దుస్తులపై చేతులు వేసినప్పుడు అది అత్యాచారయత్నం కాదు. బాలిక చేతిని పట్టుకుని, అతను ప్యాంట్ జిప్ తెరిచినంత మాత్రాన లైంగిక దాడిగా పరిగణించలేం' అని పేర్కొని, విమర్శలను ఎదుర్కొన్నారు. దరిమిలా శాశ్వత న్యాయమూర్తిగా నియమితులయ్యే అవకాశాన్ని కోల్పోయారు. అసహజ లైంగిక చర్యతో భార్య మృతికి కారణమైన వ్యక్తికి సంబంధించిన కేసులో ఇటీవల చత్తీస్‌ఘర్ హైకోర్టు ఇచ్చిన తీర్పు కూడా వివాదాస్పదమైంది. భార్యతో అలాంటి చర్యకు పాల్పడ్డం నేరంగా భావించలేమని పేర్కొంటూ, దిగువ కోర్టు విధించిన శిక్షను కొట్టేసింది. భార్య అనుమతి లేకుండా భర్త ఆమెతో లైంగిక చర్య జరపటం నేరంగా పరిగణించటానికి వీల్లేదని కేంద్ర ప్రభుత్వం 2024 అక్టోబరులో సుప్రీంకోర్టుకు నివేదించింది. వైవాహిక అత్యాచారాన్ని నేరంగా పరిగణించాలన్న కొంతమంది వాదనపై తన అభిప్రాయం చెప్పాల్సిందిగా సుప్రీంకోర్టు అడిగినప్పుడు కేంద్రం ఈ విధంగా స్పందించింది.

మహిళలపై జరుగుతున్న దౌర్జన్యాలను సున్నిత, మానవీయ, సమానత్వ భావనలతో కాక భూస్వామ్య, వినిమయ భావజాల దృష్టితో చూడడం ఈ సమాజపు దుర్మార్గం. అదే తరహా సంకుచిత దృష్టిని కొంతమంది న్యాయమూర్తులూ ప్రదర్శించటం విచారకరం. సున్నితమైన అంశాల్లో చేసే తీవ్ర వ్యాఖ్యలు సమాజంపై ఎలాంటి ప్రభావాన్ని చూపిస్తాయో న్యాయస్థానాలు ముందుగానే ఆలోచించాలి. బాధితులను మరింత బాధపెట్టటం తమ స్థానాలకు ఏమాత్రం గౌరవప్రదం కాదని గుర్తించాలి.

## తెలుగువారు ఉన్నంత వరకు

# తెదేపా ఉంటుంది

(మొదటి పేజీ తరువాయి)



పార్టీ ఉంటుంది. పార్టీని లేకుండా చేయాలని చాలా మంది ప్రయత్నించారు. అలాంటి వారు కాలగర్భంలో కలిసిపోయారు. తెదేపాను ఏమీ చేయలేకపోయారు. ముహూర్త బలం చాలా గొప్పది. పార్టీ సంకల్ప బలం కూడా చాల గొప్పది. చరిత్రలో తెదేపా నాటి స్వర్ణ యుగం అని చెప్పుకొనే రోజులు శాశ్వతంగా వస్తాయి. 43 ఏళ్లు ఎన్నో సంక్షోభాలు వచ్చాయి.. అవకాశంగా తీసుకుని విజయాలు సాధిస్తున్నాం. పార్టీనే ప్రాణంగా బతికే పసుపు సైన్యానికి మనస్ఫూర్తిగా పాదాభివందనం చేస్తున్నా" అని చంద్రబాబు అన్నారు.

**చరిత్రలో టిడిపి నాటి స్వర్ణ యుగం అనే రోజులొస్తాయి : సిఎం చంద్రబాబు**

చరిత్రలో టిడిపి నాటి స్వర్ణ యుగం అని చెప్పుకునే రోజులు శాశ్వతంగా వస్తాయని సిఎం చంద్రబాబు అన్నారు. నేడు తెలుగుదేశం పార్టీ 43వ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని వేడుకలను మంగళగిరిలోని పార్టీ కేంద్ర కార్యాలయం ఎన్టీఆర్ భవన్‌లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా టిడిపి జాతీయ అధ్యక్షుడు, ఎపి ముఖ్యమంత్రి చంద్రబాబు పార్టీ జెండాను ఆవిష్కరించారు. తర్వాత ఎన్టీఆర్ విగ్రహానికి నివాళులర్పించారు. ఈ సందర్భంగా చంద్రబాబు మాట్లాడుతూ ఒక మహనీయుడి విజన్ తెలుగుదేశం పార్టీ అని అన్నారు. ఆదర్శం కోసం పుట్టిన పార్టీ తమదని చెప్పారు. పార్టీ పెట్టిన 9 నెలల్లోనే అధికారం దక్కించుకున్న ఏకైక పార్టీ టిడిపి అని తెలిపారు. పేదల సంక్షేమానికి నాంది పలికిన మహానుభావుడు ఎన్టీఆర్ అని ఆ పార్టీకి మనమంతా వారసులం మాత్రమేనని అన్నారు. పెత్తందారులం కాదు. తాను కూడా పార్టీకి అధ్యక్షుడిని, టీం లీడర్‌ను మాత్రమేనన్నారు. ప్రతి కార్యకర్తకు న్యాయం చేయాలని చెప్పారు. తెలుగువారు ఉన్నంత వరకు పార్టీ ఉంటుందని చెప్పారు. పార్టీని లేకుండా చేయాలని చాలా మంది ప్రయత్నించారనీ, అలాంటి వారు కాలగర్భంలో కలిసిపోయారని అన్నారు. టిడిపిని ఏమీ చేయలేకపోయారని చెప్పారు. ముహూర్త బలం చాలా గొప్పదన్నారు. పార్టీ సంకల్ప బలం కూడా చాల గొప్పదన్నారు. చరిత్రలో టిడిపి నాటి స్వర్ణ యుగం అని చెప్పుకునే రోజులు శాశ్వతంగా



వస్తాయన్నారు. 43 ఏళ్లు ఎన్నో సంక్షోభాలు వచ్చాయని.. అవకాశంగా తీసుకుని విజయాలు సాధిస్తున్నామని తెలిపారపు. పార్టీనే ప్రాణంగా బతికే పసుపు సైన్యానికి మనస్ఫూర్తిగా పాదాభివందనం చేస్తున్నానని చంద్రబాబు వివరించారు. ఈ కార్యక్రమంలో మంత్రి లోకేష్, మంత్రి వంగలపూడి అనిత, రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాస్, కేంద్రమంత్రి పెమ్మసాని చంద్రశేఖర్, ఎమ్మెల్యేలు, టీడీపీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

**రెడ్ బుక్ పేరు వింటేనే కొందరికి గుండెపోటు..: లోకేశ్**



పార్టీలో సంస్కరణలపై తెదేపా జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్ కీలక వ్యాఖ్యలు చేశారు. పార్టీలో సంస్కరణలు తనతోనే మొదలు కావాలని ఆయన అన్నారు. మూడు సార్లు ఒకే పదవిలో ఉన్న వారు ఆ తర్వాతి స్థాయికి వెళ్లాలి లేదా బ్రేక్ తీసుకోవాలన్నారు. నాలుగు సార్లు పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శిగా ఉన్న తన నుంచే ఈ సంస్కరణ ప్రారంభించాలని ప్రతిపాదిస్తున్నానన్నారు. గ్రామస్థాయి నాయకులు రాష్ట్ర నేతలుగా ఎదిగి పొలిట్ బ్యూరోలోకి అడుగుపెట్టాలని ఆకాంక్షించారు. యువతకు రెక్కలు వచ్చి రాజకీయాల్లోకి రావాలని లోకేశ్ పిలుపునిచ్చారు. సీనియర్లు, జూనియర్లకు సమ ప్రాధాన్యం ఇస్తామన్న ఆయన.. పని చేసే వారికి మాత్రమే ప్రమోషన్లు ఉంటాయని వెల్లడించారు. పార్టీలో యువరక్తం నింపేందుకు ప్రతి ఒక్కరి సహకారం కావాలని కోరారు. తాను ఎక్కడ మాట్లాడుతున్నా రెడ్ బుక్ ప్రస్తావన వస్తోందన్న ఆయన.. రెడ్ బుక్ పేరు వింటేనే కొందరికి గుండెపోటు వస్తోంది, ఇంకొందరు బాత్రూమ్‌ల్లో జారిపడుతున్నారని విమర్శించారు. ఇగోలు, అధికార గర్వం పక్కన పెట్టి అంతా కలసికట్టుగా పనిచేద్దామని లోకేశ్ పిలుపునిచ్చారు.

# ఏప్రిల్ మొదటివారంలో మెగా డీఎస్సీ నోటిఫికేషన్

(మొదటి పేజీ నుంచి)

కార్యాలయంలో ఆయన ప్రసంగించారు. ఏప్రిల్ మొదటివారంలో మెగా డీఎస్సీ నోటిఫికేషన్ ఇస్తామని, జూన్‌లో పాఠశాలలు తెరిచేలోపు నియామకం చేపట్టనున్నట్లు ఆయన వివరించారు.. ంంగతంలోనేడీఎస్సీ నోటిఫికే షన్ ఇచ్చేందుకు ఏపీ ప్రభుత్వం కార్యాచరణ ప్రారంభించింది. ఈ మేరకు కేబినెట్?లోనూ తీర్మానం చేసింది.మెగా డీఎస్సీ ద్వారా మొత్తం 16,347 పోస్టులను భర్తీ చేయనుంది. ఆయా జిల్లాల్లోని స్థానికుల తోనే 80 శాతం ఉపాధ్యా య ఖాళీలను భర్తీ చేయాలని నిర్ణయించింది. ఈ క్రమంలో పాఠశాల విద్యా శాఖ పరిధిలో 13,661 పోస్టులు, సంక్షేమ శాఖ పరిధిలో 439, బీసీ సంక్షేమ శాఖ పరిధిలో 170, ఎస్టీ సంక్షేమ శాఖ పరిధిలో 2,024 ఖాళీలు ఉన్నాయి. అలాగే విభిన్న ప్రతిభా వంతుల సంక్షేమ శాఖ పరిధిలో 49, బాల నేరస్తులకు విద్యా బోధన కోసం 15 టీచర్ పోస్టులు ఉండనున్నాయి

# టిడిపిలో మార్పు అనివార్యం.. అ మార్పు నాతోనే ప్రారంభం - నారా లోకేష్

**గుంటూరు, మార్చి 29 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)**

గుంటూరు %-% తెలుగుదేశం పార్టీలో మార్పు అనివార్యమని, ఆ మార్పుతనతోనే ప్రారంభిస్తానని చెప్పారు ఆ పార్టీ జాతీయ కార్యదర్శి నారా లోకేష్ .. పార్టీలో ఇకపై ఏ వ్యక్తి ఒక పదవిని మూడు సార్లు కంటే ఎక్కువసార్లు చేపట్టరాదని అన్నారు.. అందుకు తాను జాతీయ కార్యదర్శి పదవిని భవిష్యత్ లో చేపట్టబోనని అన్నారు.. నేడు పార్టీ కేంద్ర కార్యాలయంలో జరిగిన టీడీపీ 43వ ఆవిర్భావ సభలో ఆయన మాట్లాడుతూ%ూ% తెలుగు దేశం పార్టీ ఆవిర్భావమే ఒక సంచలనమని%ూ% పార్టీ మొదటి గెలుపు ఒక చరిత్ర అని అన్నారు. రాజకీయాల్లో రికార్డులు సృష్టించాలన్నా.. వాటిని బద్దలు కొట్టాలన్నా టీడీపీకే సాధ్యమన్నారు. తెలుగు వారి ఆత్మగౌరవం కోసం పోరాడిన వ్యక్తి ఎన్టీఆర్ అని%ూ% తెలుగు ప్రజల గుండె చప్పుడుగా మారిన వ్యక్తి అన్న ఎన్టీఆర్ అని కొనియాడారు. 43ఏళ్ల క్రితం టీడీపీకి పునాది వేసింది అన్న ఎన్టీఆర్ అని తెలిపారు. పార్టీ పెట్టిన తొమ్మిది నెలల్లోనే అధికారంలోకి వచ్చి తెలుగు వారి సత్తా ఏంటో ఢిల్లీకి చూపించారన్నారు. 43 ఏళ్ల ప్రయాణంలో ఎన్నో విజయాలు చూశామని%ూ% ఎన్నో సంక్షోభాలు చూశామని, ఎన్ని కష్టాలు వచ్చినా ఎత్తి జెండాను దించకుండా పార్టీకి కాపు కాసింది పసుపు సైన్యం అని అన్నారు. పార్టీ కోసం అనేక మంది ప్రాణాలు త్యాగం చేశారని.. వారే మన ధైర్యమన్నారు. పార్టీ కోసం కష్టపడిన పసుపు సైన్యానికి లోకేష్ హ్యాట్సాప్ తెలియజేశారు. సమాజమే దేవాలయం %-% ప్రజలే దేవుడని ఎన్టీఆర్ అన్నారని%ూ% పార్టీ ఆవిర్భావం నుంచి ఇప్పటి వరకు అదే స్ఫూర్తితో పనిచేస్తున్నామని తెలిపారు. దేశానికి సంక్షేమాన్ని పరిచయం చేసింది అన్న ఎన్టీఆర్ అన్నారు. దేశానికి అభివృద్ధి అంటే ఏంటో చూపింది



చంద్రబాబు అని చెప్పారు. తెలుగు వారి ఆత్మగౌరవాన్ని ఢిల్లీకి తెలిసేలా చేసింది అన్న ఎన్టీఆర్ అయితే తెలుగు వారిని ప్రపంచ పటంలో పెట్టింది పార్టీ అధినేత చంద్రబాబు అని వెల్లడించారు. రూ.2 కిలో బియ్యం, నిరుపేదలకు పక్కా ఇళ్లు, మహిళలకు ఆస్తిలో సమాన హక్కు, పెన్షన్ వంటి అనే సంక్షేమ కార్యక్రమాలను దేశానికి పరిచయం చేసింది టీడీపీ అని చెప్పుకొచ్చారు. యువకులను రాజకీయాలకు ప్రోత్సహించింది తెలుగుదేశం అని అన్నారు. పటేల్, పట్వారీ వ్యవస్థను రద్దు చేసింది, బీసీలకు ఆర్థికంగా రాజకీయ స్వాతంత్ర్యం తీసుకువచ్చింది టీడీపీనే స్పష్టం చేశారు. జాతీయ రాజకీయాల్లో సైకిల్ ముద్రనే వేరన్నారు. కేంద్ర ప్రభుత్వాలను శాసించే అవకాశం వచ్చినప్పటికీ రాష్ట్ర ప్రయోజనాల కోసమే పనిచేశామన్నారు. ఏనాడా స్వార్థంతో పదవులను ఆశించలేదన్నారు. అంబేద్కర్‌కు భారతరత్న ఇవ్వడంలో టీడీపీ కీలక పాత్ర వహించిందన్నారు. అంతే కాదు అబ్దుల్ కలాంను రాష్ట్రపతిని చేయాలని ప్రతిపాదించిన వ్యక్తి చంద్రబాబు అని తెలిపారు. హైవేల నిర్మాణం, విద్యుత్, టెలికాం, ఐటీ, డిజిటల్ పేమెంట్‌లో అనేక సంస్కరణలను తీసుకొచ్చామన్నారు. టీడీపీ జెండా పీకేస్తామన్న వారు ఇప్పుడు అడ్రస్ లేకుండా పోయారన్నారు. 2019 వరకు చూసిన రాజకీయాలు ఒకెత్తు అయితే.. 2019 నుంచి 2024 వరకు చూసిన రాజకీయాలు వేరన్నారు. అరాచక పాలనను ఎదుర్కున్నామన్నారు. దేవాలయంగా భావించిన టీడీపీ కార్యాలయంపై దాడి చేశారన్నారు. క్లేమోరల్‌మైన్‌కే భయపడలేదని.. ఈ కామెడీ పీసులకు భయపడతామా అంటూ వ్యాఖ్యలు చేశారు. నలుగురు ఎమ్మెల్యేలను లాక్కుంటే ప్రతిపక్ష హోదా ఉండదన్న వ్యక్తికి.. ఈ రోజు ప్రతిపక్ష హోదానే లేకుండా చేసిన ఘనత టీడీపీదన్నారు. 2024 ఎన్నికల్లో కూటమి ఘన విజయం సాధించిందన్నారు. కలిసికట్టుగా ఎనిమిది ఉమ్మడి జిల్లాల్లో వైసీపీకి సున్నా తీసుకొచ్చామన్నారు. గ్రాడ్యుయేట్ ఎన్నికల్లో కూడా టీడీపీదే గెలుపన్నారు. ప్రజలు ప్రజాప్రభుత్వం రావాలని కోరుకున్నారన్నారు. పేదరికం లేని సమాజమే లక్ష్యమన్నారు. పెన్షన్‌ను పెంచామని, దీపం పథకం కింద ఉచితంగా గ్యాస్ సిలిండర్లు ఇస్తున్నామన్నారు. వచ్చే పదిరోజుల్లో మెగా డీఎస్సీ నోటిఫికేషన్ ఇవ్వనున్నట్లు ప్రకటించారు. అధికారంలోకి వచ్చిన 10 నెలల్లోనే 117 హామీలు పూర్తి స్థాయిలో అమలు చేశామన్నారు. మే నెలలో తల్లికి వందనం, అన్నదాత సుఖీభవను అమలు చేస్తున్నామని చెప్పారు. దేశంలో ఏ పార్టీకి దక్కని కార్యకర్తలు టీడీపీకే సొంతమన్నారు. ప్రాంతీయ పార్టీకి కేవలం 83 రోజుల్లో కోటి సభ్యత్వాలు అసాధ్యమైన రికార్డ్ అన్నారు. కార్యకర్తల కోసం ప్రమాద బీమాను 2 లక్షల నుంచి 5 లక్షలకు పెంచామన్నారు. కార్యకర్తల సంక్షేమం కోసం గడిచిన పదేళ్లలో సుమారు రూ.140 కోట్లు ఖర్చు పెట్టామని మంత్రి లోకేష్ పేర్కొన్నారు.

# రేషన్ కార్డుదారులకు శుభవార్త

## ఇకెవైసి గడువు పెంపు.. ఉత్తర్వులు జారీ





గుంటూరు, మార్చి 29 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)

**రేషన్ కార్డుదారులకు ప్రభుత్వం శుభవార్త తెలిపింది ఇప్పటివరకు ఈ కేవైసీ చేయించుకోలేని వాళ్ళకి ఏప్రిల్ నెల నుంచి నిత్యవసర సరుకులు నిలిపివేయబడతాయని ఉత్తర్వులు జారీ చేసిన సంగతి తెలిసిందే. అయితే ఇంకా ఈ కేవైసీ చేసుకోవాల్సిన వాళ్ళు ఎక్కువ సంఖ్యలో మిగిలి ఉండడం వల్ల జాతీయ ఆహార భద్రత పథకం ముఖ్య కార్యదర్శి ఈరోజు ఉత్తర్వులు జారీ చేశారు.**

మార్చి 30 లోపు ఈకేవైసీ చేయించుకోలేని రేషన్ కార్డుదారులు ఏప్రిల్ 30వ తేదీలోగా ఈకేవైసీ చేసుకోవాలని ఉత్తర్వుల లో పేర్కొన్నారు. వేలిముద్రలు పడని ఐదు సంవత్సరాల పైబడిన చిన్నారులు ఆధార్ సెంటర్ కు వెళ్లి వేలి ముద్రలు అప్డేట్ చేసుకొని తిరిగి మళ్ళీ రేషన్ డీలర్ వద్ద ఈ కేవైసీ చేయించుకోవాలని తెలిపారు. ఇదిలా ఉండగా రేషన్ షాపుల్లో 9.0 ఈ పాస్ వెర్షన్ ఈరోజు కొత్తగా రావడంతో దాన్ని అప్డేట్ చేసుకున్న రేషన్ డీలర్ల యొక్క ఈ పాస్ మిషన్ లో ఈ కేవైసీ చేయించుకోలేని వారి పేరును ప్రత్యేక రంగులో చూపిస్తున్నారు దీని ఆధారంగా ఇంకెవరైనా కార్డులో ఈకేవైసీ చేయించుకో లేనిది స్పష్టంగా తెలుస్తోంది ఈకేవైసీ చేయించుకోలేని వారికి పెంచిన గడువును సద్వినియోగపరుచుకోవాలని మండలస్థాయి అధికారులు కోరుతున్నారు.

# ఆల్ ఇండియా కోచ్ రిఫ్రెష్ కోర్సులో

## శాప్ కోచ్ అబ్బుకు సర్టిఫికేట్

నర్సీపట్నం మార్చి 29 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)




**స్పోర్ట్స్ అథారిటీ అఫ్ ఇండియా వారు పాటియాలా పంజాబ్ లో గత వారం రోజులుగా నిర్వహించిన అల్ ఇండియా కోచ్ రిఫ్రెష్ కోర్సులో శాప్ కోచ్ అబ్బు సర్టిఫికేట్ అందుకున్నారు. ఈ కోర్సులో అల్ ఇండియా వివిధ రాష్ట్రాల నుండి 26 మంది పాల్గన్నారు.**

ఇందులో భాగంగా ద్రోణచార్య అవార్డ గ్రహీత చంద్రలాల్ (హర్యానా ఖేలో ఇండియా ఎక్సలెన్సీ మేనేజర్ ) 29న పాటియాలా పంజాబ్ స్పోర్ట్స్ అథారిటీ అఫ్ ఇండియా సెంటర్లో శనివారం సర్టిఫికెట్ అందజేశారు. కొత్తగా వచ్చిన ఇంటర్నేషనల్ వరల్డ్ ఒలింపిక్ లెవెల్ బాక్సింగ్ యొక్క రూల్స్ రెగ్యులేషన్స్ మెడికల్ వెయిట్ కంట్రోలింగ్ వంటి వాటిపీ రిఫ్రెష్ కోర్స్ నిర్వహిస్తారు. ఇంటర్నేషనల్ కోచ్ అయిన అబ్బు ఇప్పటికే అనేక మంది క్రీడాకారులను తయారు చేయడానికి కొత్త కొత్త కోర్సెలు సైకాలజీ, న్యూట్రిషన్ స్టార్ కోర్స్లు చేసి బాకర్లను నేషనల్ ఇంటర్నేషనల్ స్థాయికి అబ్బు తీసుకువెళ్తున్నారు. ఈ మేరకు నర్సీపట్నం నింజాస్ అకాడమీ, నేషనల్ స్పోర్ట్స్ అకాడమీ కోచ్‌లు, డైరెక్టర్స్ చైర్మన్ వెలగా నారాయణరావు, సుతాపల్లి శ్రావణ్ సుతాపల్లి శ్రీకాంత్, ఎన్ఆర్ఐ సురేష్, సీనియర్ కోచ్ యర్రా శేఖర్ అభినందించారు. నర్సీపట్నంలో బాక్సింగ్ లో ఎంతో మంది నేషనల్ ఇంటర్నేషనల్ బాక్సర్లును తయారు చేసిన అబ్బును పలువురు అభినందిస్తున్నారు.

# విద్యుత్ కార్మికుల బకాయిలు

## వెంటనే విడుదల చేయాలి



గుంటూరు, మార్చి 29 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)

**విద్యుత్ కార్మికుల బకాయిలు వెంటనే విడుదల చేయాలని సీఐటీయూ భాస్కర్ కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నర్సీపట్నం డివిజన్‌లో పని చేస్తున్న విద్యుత్ కాంట్రాక్ట్ కార్మికులు 132 మంది వివిధ చోట్ల పని చేస్తున్నారన్నారు. వీరికి విద్యుత్ శాఖ యాజమాన్యం సెలవు పని దినాలకు గాను( పెడ్ హాలీడేస్)కు జీతం నిర్ణయించిందన్నారు.**

ప్రతీ కార్మికుడికి సంవత్సంలో నిర్ణయించిన సెలవు పని దినాలకు గాను బకాయిలను ఎప్పటికప్పుడు ఇవ్వాలని కానీ అధికారులు ఇవ్వకుండా వదిలేయడం జరిగిందన్నారు. కాంట్రాక్ట్ కార్మికులు కావడంతో అధికారులు చిన్నచూపు చూస్తున్నారని ఆరోపించారు. చిన్నచూపు కారణంగా 2018 నుండి 2024 వరకు ఒక్క రూపాయి ఇవ్వకుండా కార్మికులను మోసం చేయడం దారుణమన్నారు. విద్యుత్ కార్మికులు కష్టపడి పని చేసి సంస్థ అభివృద్ధిలో ముందు వరుసలో ఉంటే వారికి ఇచ్చే అరకొర సదుపాయాలను తుంగలో తొక్కుతున్నారన్నారు. అనేక సార్లు పెదబొడ్డేపల్లిలో ఉన్న విద్యుత్ డివిజనల్ కార్యాలయంలో అధికారుల దృష్టికి తీసుకు వెళ్ళినా పట్టనట్లు వ్యవహరిస్తున్నారని చెప్పారు. ఉమ్మడి విశాఖ జిల్లాలో ఉన్న అన్ని డివిజన్‌లలో కార్మికులకు బకాయులు ఇచ్చినా నర్సీపట్నంలో కార్మికులకు ఇవ్వకపోవడం కేవలం ఇక్కడ పని చేస్తున్న అధికారుల నిర్లక్ష్యమే కారణమన్నారు. ఇప్పటికైనా అధికారులు పట్టించుకోని బకాయిలు విడుదల చేసి కార్మికులకు న్యాయం చేయాలని బాస్కర్ కోరారు.

# యూత్ పార్లమెంట్ యువతలో

## నాయకత్వాన్ని పెంపొందిస్తుంది

### ఏయూ న్యాయ కళాశాలలో యూత్ పార్లమెంట్ నిర్వహణ




విశాఖపట్నంమార్చి 29 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)

**యువతలో ప్రజాస్వామ్య విలువలను, న్యాయకత లక్షణాలను పెంపొందించే విధంగా యూత్ పార్లమెంటు నిలుస్తుందని భారత ప్రభుత్వ విదేశీ మంత్రిత్వ శాఖ డైరెక్టర్ వై.ఉమాశంకర్ అన్నారు. ఈరోజు ఆంధ్ర విశ్వవిద్యాలయం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ న్యాయ కళాశాలలో నిర్వహించిన యువ సంసాద్ (యూత్ పార్లమెంట్) ను ఆయన ప్రారంభించి అనంతరం విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు.**

ఈ సందర్భంగా ఉమా శంకర్ మాట్లాడుతూ పార్లమెంట్ వ్యవహారాలపై యువత అవగాహన పెంపొందించుకోవడానికి ఈ కార్యక్రమం ఎంతో ఉపయుక్తంగా నిలుస్తుంది అని చెప్పారు. విద్యార్థుల్లో భావ ప్రకటన నైపుణ్యాలు, వైవిధ్యమైన ఆలోచన విధానాన్ని పెంపొందించడానికి ఇటువంటి కార్యక్రమాలు దోహదపడతాయని చెప్పారు. విద్యార్థులకు అంతర్జాతీయంగా లభించే అవకాశాలపై ఈ సందర్భంగా అవగాహన కల్పించారు.

న్యాయ కళాశాల ప్రిన్సిపల్ ఆచార్య కె. సీతామాణిక్యం మాట్లాడుతూ సామాజిక మార్పుకు ఇటువంటి కార్యక్రమాలు ఉపయోగపడతాయని చెప్పారు. విద్యార్థులు తమ జ్ఞానాన్ని నిజజీవితంలో అన్వయించడానికి యూత్ పార్లమెంట్ వేదికగా నిలుస్తుందని తెలిపారు. ప్రజాస్వామ్య విధానం, చట్టాల రూపకల్పన, బిల్లులు ప్రవేశపెట్టడం, విస్తృతమైన చర్చ తదితర విభిన్న అంశాలపై విద్యార్థులకు ఈ కార్యక్రమం ద్వారా అవగాహన ఏర్పడుతుందని అన్నారు. కార్యక్రమంలో యూత్ పార్లమెంట్ సమన్వయకర్త డాక్టర్ ఎల్.వి.కె ప్రసాద్, డాక్టర్ పల్లవి, న్యాయ కళాశాల ఆచార్యులు, పరిశోధకులు విద్యార్థులు పాల్గొన్నారు.

# ఆంధ్రా విశ్వవిద్యాలయాన్ని సందర్శించిన

## బర్గామో విశ్వవిద్యాలయం

### డిప్యూటీ రెక్టార్ ప్రొఫెసర్ ఫ్లామినియా నికోరా



విశాఖపట్నంమార్చి 29 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)

**ఆంధ్ర విశ్వవిద్యాలయాన్ని నేడు ఇటలీ దేశం యొక్క బర్గామో విశ్వవిద్యాలయం కు చెందిన అంతర్జాతీయ సంబంధాల డిప్యూటీ రెక్టార్ ప్రొఫెసర్ ఫ్లామినియా నికోరా సందర్శించారు.**

ఈ సందర్భంగా ఆంధ్ర విశ్వవిద్యాలయం ఉపకులపతి ఆచార్య జి.పి.రాజశేఖర్ తో మర్యాదపూర్వకంగా భేటీ అయ్యారు. ఈ సందర్భంగా ఆచార్య జి.పి.రాజశేఖర్ ఆంధ్ర విశ్వవిద్యాలయం యొక్క ప్రగతిని ప్రొఫెసర్ ఫ్లామినియా నికోరా కు వివరించారు. అనంతరం ఆంధ్ర విశ్వవిద్యాలయం తరుపున ప్రొఫెసర్ ప్లామినియా నికోరా ను సత్కరించారు. ఈ కార్యక్రమంలో రిజిస్ట్రార్ ఆచార్య ఇ.ఎన్.ధనుంజయ రావు మరియు ఆహెచ్ సి.ఇ.ఓ. రవిఈశ్వరపు తదితరులు పాల్గొన్నారు.

# రైతులకు సకాలంలో విత్తనాలు అందించాలి



గుంటూరు, మార్చి 29 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)

**రైతులకు సకాలంలో అవసరమైన విత్తనాలు అందించాలని స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు అధికారులను ఆదేశించారు. శుక్రవారం నర్సీపట్నం స్పీకర్ క్యాంప్ కార్యాలయంలో అగ్రికల్చర్ అధికారులతో సమావేశం నిర్వహించారు. ఉగాది తరువాత ఏరువాక ముహూర్తం ప్రారంభమయ్యే సమయానికి రైతులకు అవసరమైన విత్తనాలను అందుబాటులో ఉంచాలని సూచించారు. నర్సీపట్నం ప్రాంతంలో ఆర్‌జెఎల్, సాంబ మసూరి వరి విత్తనాలను రైతులకు సరఫరా చేయాలని అగ్రికల్చర్ అధికారులను ఆదేశించారు.**

తక్కువ పెట్టుబడితో ఎక్కువ దిగుబడినిచ్చే కొత్త రకాల విత్తనాలు ఉంచనున్నట్లు అధికారులు తెలిపారు. నియోజకవర్గ స్థాయిలో రైతులకు అవసరమైన ఆధునిక వ్యవసాయ యంత్రాలు ఎగ్జిబిషన్ ఏర్పాటు చేసి వాటిపై అవగాహన కల్పించాలని సూచించారు. అనంతరం సమగ్ర శిక్ష అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. నియోజకవర్గంలోని కేజీబీవీ జూనియర్ కళాశాలలకు నూతన భవనాల కొరకు సుమారు కోటి 20 లక్షల రూపాయల నిధులు మంజూరైనట్లు తెలిపారు. మాకవరపాలెం, వేములపూడి, నాతవరం ప్రాంతాలలో ఏప్రిల్ మొదటి వారంలో భవనాలకు శంకుస్థాపన చేయడానికి ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అగ్రికల్చర్ అధికారులు ఏడీవో శ్రీదేవి, ఎంఏఓ అప్పారావు, సమగ్ర శిక్ష అధికారులు డీఈ సుబ్బలక్ష్మి, ఈ.నరసింహారావు, ఏఈ రమణాజీ పాల్గొన్నారు.




డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా

తెలుగురాష్ట్రం దినపత్రిక

https://epaper.teluguraastram.com

ఆదివారం 30 మార్చి 2025

## అగ్ని ప్రమాద బాధితులకు అండగా

# రెడ్ క్రాస్ సహాయం



**మలికిపురం, మార్చి 29 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)**

మలికిపురం మండలం కత్తిమండ గ్రామంలో ఇటీవల సంభవించిన అగ్ని ప్రమాదంలో సర్వం కోల్పోయిన మేడపాటి శ్రీను ,నెల్లూరు మంగ కుటుంబాలకి ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ జిల్లా అధ్యక్షులు మరియు జిల్లా కలెక్టర్ ఆర్. మహేష్ కుమార్ గారి ఆదేశాల మేరకు రెడ్ క్రాస్ సొసైటీ జిల్లా చైర్మన్ కోరుకొండ సత్యనారాయణ (ఢిల్లీ నారాయణ) సూచనలతో రాజోలు గన్నవరం నియోజకవర్గాల రెడ్ క్రాస్ కార్యక్రమాల సమన్వయకర్త జంపన బుజ్జి రాజు చేతుల మీదుగా టార్పాలిన్,వంట సామాగ్రి,ఉలెన్ బ్లాంకెట్,ఐజెనిక్ కిట్,బియ్యం,కూరగాయలు అందించడం జరిగింది.ఈ కార్యక్రమంలో జిల్లా రెడ్ క్రాస్ సొసైటీ సహాయ కార్యదర్శి బోనం రాజు,రెడ్ క్రాస్ సభ్యులు అటారం మాష్టారు కత్తిమండ సర్పంచ్ ఆరేటి రంగనాయకులు వీఆర్వో శ్రీ వెంకటేశ్వర్లు,ఫీల్డ్ కోఆర్డినేటర్ రత్న ప్రసాద్ గ్రామస్తులు పాల్గొన్నారు.

## తెలుగువాడి చరిత్రను

# తిరగ వ్రాసిన పార్టీ తెలుగుదేశం

**డెల్టా ప్రాజెక్ట్ కమిటీ చైర్మన్ గుబ్బల శ్రీనివాస్.**



**రాజోలు మార్చి 29 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)**

తెలుగువాడి చరిత్రను తిరగ రాసిన పార్టీ తెలుగుదేశం పార్టీ అని డెల్టా ప్రాజెక్ట్ కమిటీ చైర్మన్ గుబ్బ శ్రీనివాస్ అన్నారు.తెలుగుదేశం పార్టీ 43వ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా రాజోలు ఎన్టీఆర్ విగ్రహం వద్ద జరిగిన ఆవిర్భావ దినోత్సవానికి ముఖ్య అతిథిగా గుబ్బల శ్రీనివాస్ పాల్గొన్నారు. ముందుగా స్వర్గీయ అన్న ఎన్టీఆర్ విగ్రహానికి గుబ్బల శ్రీనివాస్,రాజోలు ఎంపీపీ కేతా శ్రీనివాస్,పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం కేక్ కట్ చేసి అందరికీ పంచి,తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు 100 మందికి దుస్సాలువాలు కప్పి,పూలమాలలు వేసి ఘనంగా సన్మానించారు. తెలుగు మహిళా నాయకురాలు కేతా వెంకటలక్ష్మి తెలుగు మహిళలు 10మందిని చీరలతో సత్కరించారు.ఈ సందర్భంగా గుబ్బల శ్రీనివాస్ మాట్లాడుతూ కోటి సభ్యత్వాలు కలిగిన పార్టీ తెలుగుదేశం పార్టీ అని అన్నారు. రాష్ట్రంలో పేద, మధ్యతరగతి, బడుగు, బలహీన వర్గాల ఆర్థిక స్థితి గతిని మార్చడానికి, ప్రపంచ దేశాల్లో తెలుగువాడి ఆత్మగౌరవాన్ని నిలబెట్టడానికి స్థాపించిన పార్టీ తెలుగుదేశం పార్టీ, పార్టీ స్థాపించిన తొమ్మిది మాసాలలో అధికారంలోకి తెచ్చి ఒక చరిత్ర సృష్టించిన నాయకుడు స్వర్గీయ నందమూరి తారక రామారావు అన్నారు. అనంతరం వెజనరీ నాయకుడు రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబునాయుడు మూడుసార్లు ముఖ్యమంత్రి బాధ్యతలు స్వీకరించి తెలుగువాడు ప్రపంచ దేశాల్లో తల ఎత్తుకొని గర్వంగా తిరిగేలా చక్కటి సుపరిపాలన అందించి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపించిన నాయకుడు చంద్రబాబు నాయుడు అన్నారు.అను నిత్యం కార్యకర్తల సంక్షేమాన్ని కోరుకునే యువ నాయకుడు నారా లోకేశ్ బాబు అన్నారు.ఇటువంటి గొప్ప పార్టీలో పనిచేస్తున్నందుగర్వంగా ఉందని అన్నారు.ఈ కార్యక్రమంలో నియోజకవర్గ బూత్ కమిటీల కోఆర్డినేటర్ చాగంటి స్వామి,అడబాల విజయ్,పామర్తి రమణ,బోళ్ల వెంకటరమణ,కాంద్రేకుల సత్యనారాయణ,చెల్లింగి సత్యనారాయణ,కడలి సత్యనారాయణ,చెల్లింగి జానకి రామయ్య,సత్తిరాజు స్వామి,కాంద్రేగుల సత్యనారాయణ,కాంద్రేగుల సత్తిపండు,కాంద్రేగుల కుసులుడు,చిట్టూరి కిట్టు,కట్టా సూరిబాబు,పొలమూరి శ్యాంబాబు,శంకరపు ఆదినారాయణ,రావి మురళి,కాంద్రేగుల రాము,గుబ్బల నర్సింహా స్వామి,కడలి వెంకటరమణ రావు,ఇల్లింగి అర్జునరావు,షేక్ ఇస్మాయిల్,కడప భద్ర,నర్కెడిమల్లి కనకరాజు,విస్సు, చెల్లింగి శ్రీనివాస్,మామిడిశెట్టి కృష్ణ,మామిడిశెట్టి నాగరాజు,భైరశెట్టి శ్రీరాములు,కొండబాబు,పితాని భాస్కర్,పెసంగి ఏసు,కోళ్ల వెంకన్న, బొడ్డు కృష్ణ రావు,మామిడిశెట్టి నాగరాజు,కడలి మోహన్,కౌరు శ్రీనివాస్,చెల్లింగి అబ్బులు,గుబ్బల విక్కీ,మోకా పార్వతి,కోటిపల్లి రత్న మాల,కేతా వెంకట లక్ష్మి,చింతా లక్ష్మి, మట్టపర్తి లక్ష్మి,చింతపల్లి నాగ లక్ష్మి,కాంద్రేగుల భవాని,కడలి సునీత,కడలి పద్మ వతి,చెల్లింగి జాంబవతి,పినిశెట్టి సత్య వాణి,కొత్తపల్లి విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## కేంద్రం పెత్తనాన్ని ధిక్కరించిన యోధుడు ఎన్.టి.ఆర్.

**లీగల్ సెల్ అధ్యక్షుడు బడుగు భాస్కర్ జోగేష్ .**

**అయినవిల్లి మార్చి 29 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)**




కేంద్ర ప్రభుత్వాలు రాష్ట్ర ప్రభుత్వాలపై సాగించే పెత్తనానికి వ్యతిరేకంగా ఉద్యమించిన మహోన్నత నాయకుడు యోధుడు అన్న ఎన్.టి.ఆర్.అని నియోజకవర్గ లీగల్ సెల్ అధ్యక్షుడు బడుగు భాస్కర్ జోగేష్ శ్లాఘించారు. టిడిపి 43 వ ఆవిర్భావ దినోత్సవం వెలువలపల్లి గ్రామంలో గ్రామశాఖ అద్యక్షుడు చింతా వనుములు రావు అద్యక్షతన శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ పతాకాన్ని పార్టీ ప్రధాన కార్యదర్శి బడుగు వెంకటేష్ తో కలిసి ఆయన ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జోగేష్ ముఖ్య అతిథిగా మాట్లాడుతూ కేంద్రం ముఖ్యమంత్రులను ఎంపిక చేసే స్థాయి నుండి యునైటెడ్ ఫ్రంట్ అధ్యక్షుడిగా రాష్ట్రాలే ప్రధానమంత్రులను ఎంపిక చేసే స్థాయికి తెచ్చిన ఘనత ఎన్.టి.ఆర్.కు దక్కుతుందని అన్నారు. రాష్ట్రంలో పరిపాలనా పరమైన సంస్కరణలకు, వికేంద్రీకరణకు ఎన్.టి.ఆర్.ఆద్యుడని వివరించారు.అనంతర కాలంలో ప్రపంచంతో పోటీ పడగల స్థాయికి రాష్ట్రంలో మేధోవనరుల అభివృద్ధికి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చేసిన కృషి అనన్య సామాన్యమని అన్నారు. యువనేత లోకేష్ టిడిపి ని యువశక్తితో నింపి పార్టీని మరింత శక్తివంతంగా నడుపుతున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో నిల్లా సూర్యనారాయణ, పరమట నాని, సుంకర వెంకటేశ్వరరావు, మేడిశెట్టి చక్ర రామారావు, మోరంపూడి టింకు, దోనిపాటి మహేష్, దాసరి ధనరాజు, రావి సూర్యారావు, బడుగు కొండల రావు, మేడిశెట్టి మూర్తి, మోరంపూడి బాబి, నిల్లా నాగలింగం, దుక్కిపాటి మధు, రేలంగి బాబి, సుంకర నాగులు, సుంకర వెంకన్న, దాసరి నాగు, నవుంద్రు శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

## వెంకటేశ్వర స్వామి వారి కళ్యాణ మహోత్సవ పోస్టర్ను

# ఆవిష్కరించిన ఎమ్మెల్యే అయితాబత్తుల







**అమలాపురం, మార్చి 29 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)**

అమలాపురం పట్టణంలో వేంచేసియున్న వెంకటేశ్వర స్వామి వారి కళ్యాణ మహోత్సవ పోస్టర్ ను ఆవిష్కరించిన గౌరవ శాసనసభ్యులు శ్రీ అయితాబత్తుల ఆనందరావు గారు, రాష్ట్ర తెలుగుదేశం పార్టీ కార్యనిర్వాహక కార్యదర్శి శ్రీ మెట్ల రమణబాబు గారు, ఆముడా చైర్మన్ శ్రీ అల్లాడ స్వామినాయుడు గారు ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిపి బొర్రా ఈశ్వరరావు గారు, ఆలయ కమిటీ చైర్మన్ జంగా అబ్బాయి వెంకన్న గారు, కమిటీ సభ్యులు మోకా వెంకట సుబ్బారావు గారు, జిల్లా తెలుగుమహిళా అధ్యక్షురాలు పెచ్చెట్టి విజయలక్ష్మి గారు, మాజీ %ఓజ్ు% అధికారి జయవెంకటలక్ష్మి గారు, తిక్కిరెడ్డి నేతాజీ గారు, దున్నాల దుర్గా గారు, మక్కిరెడ్డి పూర్ణిమ గారు,నల్లా మల్లిబాబు గారు, నల్లా సుబ్బారావు గారు, గంధం శ్రీను గారు, అవుపాటి గోపాల్ గారు మరియు ఆలయ కమిటీ సభ్యులు కూటమి నాయకులు పాల్గొన్నారు

## ప్రభుత్వ కళారత్న పురస్కారానికి కత్తిమండ ప్రతాప్ ఎంపిక

### ముఖ్యమంత్రి చేతులమీదుగా అవార్డు ప్రదానం

**సఖినేటిపల్లి మార్చి 29 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)**



ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా అందించే కళారత్న (హంస) పురస్కారానికి జిల్లాకు చెందిన ప్రముఖ కవి, రచయిత , సాహితీవేత్త కత్తిమండ ప్రతాప్ ఎంపికయ్యారు . ఈ మేరకు ఏ.పి భాషా సాంస్కృతిక శాఖ డైరెక్టర్ ఆర్ . మల్లిఖార్జునరావు నుండి సమాచారం అందుకున్నారు . ఆదివారం విజయవాడలోని తుమ్మలపల్లి కళాక్షేత్రంలో జరిగే ప్రభుత్వ ఉగాది వేడుకల్లో రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చేతుల మీదుగా కత్తిమండ ప్రతాప్ కళారత్న అవార్డుతో పాటు 50 వేలు రూపాయలు నగదు మరియు హంస జ్ఞాపిక , ప్రశంసా పత్రాన్ని అందుకుంటారు . తెలుగు భాషాభివృద్ధికి , సాహిత్యానికి , తెలుగు కవిత్వానికి చేస్తున్న కృషి కి గాను ప్రతాప్ ను కళారత్న పురస్కారానికి ఎంపిక చేసారు . కత్తిమండ ప్రతాప్ ఉభయ తెలుగు రాష్ట్రాల్లో సాహిత్య రంగంలో విశేష సేవలు అందిస్తున్నారు . నెల నెలా ఒక్కో జిల్లా ప్రాతిపదికన జాతీయ స్థాయి లో ఇప్పటివరకు 146 జాతీయ శతాధిక కవి సమ్మేళనాలు , సాహిత్య సదస్సులు నిర్వహించారు . తిరుపతిలో 48 గంటలపాటు నాన్ స్టాప్ గా సాహితీ బ్రహ్మోత్సవాలు నిర్వహించి పలు వరల్డ్ రికార్డ్స్ కైవసం చేసుకున్నారు . తాడేపల్లి గూడెం , మంచిర్యాల , అంతర్వేది లలో కూడా నాన్ స్టాప్ గా ప్రపంచ తెలుగు సాహితీ కళా జాతరలు , ప్రపంచ కవితోత్సవాలు వంటి నిరవధిక సాహిత్య కార్యక్రమాలు నిర్వహించి కొత్త చరిత్ర సృష్టించారు . ప్రతాప్ ఆధ్వర్యంలో కర్ణాటక రాష్ట్రంలో కన్నడ , తెలుగు కవితా గోష్టి నిర్వహించారు. డిల్లీలో తెలుగు దర్బార్ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసారు. ఆయన రాసిన మట్టి రాతలు కవిత్వం గతంలో ఎంతో విశేష ప్రాచుర్యం పొందింది . గల్ఫ్ కథలు పేరిట గల్ఫ్ ఏజంటు మోసాలు , గల్ఫ్ కష్టాలు పై ఒక పరిశోధనాత్మకమైన చిటారు కొమ్మన మిటాయి పొట్లం కథల సంపుటిని దుబాయి దేశంలో ఆవిష్కరణ చేసి మంచి పేరు సంపాదించారు . అదే విధంగా ఇటీవల ట్రాన్స్ జెండర్స్ పై అతడు -ఆమె పేరిట ప్రత్యేకమైన నవల రాసారు .అది విశేషంగా పాఠకులను ఆకట్టుకుని ప్రస్తుతం కన్నడంలో కూడా అనువదించబడుతుంది .ప్రతాప్ ఇప్పటివరకు తొమ్మిది కవితాసంపుటాలు, నాలుగు నవలలు , పద్నాలుగు నాటకాలు , వివిధ పత్రికల్లో వేలాది వ్యాసాలూ రాసారు. దుబాయి , కువైట్ దేశాలలో కూడా సాహితీ అతిధిగా వివిధ కార్యక్రమాల్లో పాల్గొన్నారు . గతంలో సాహిత్య అకాడమీ సభ్యునిగా పనిచేశారు. ప్రతాప్ సాహిత్య, సాంస్కృతిక రంగంలో ఎన్నో పురస్కారాలు , బిరుదులు అందుకున్నారు . కళారత్న పురస్కారానికి ఎంపిక కావడం పట్ల పలువురు అభినందనలు తెలిపారు .

## ఉచిత వైద్య శిబిరాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే

**అయినవిల్లి మార్చి 29 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)**



ప్రతి మనిషి సంపూర్ణ ఆరోగ్యం కలిగినప్పుడే తన లక్ష్యాలను ఛేదించగలరని ఎమ్మెల్యే గిడ్డి సత్యనారాయణ అన్నారు ఈ సందర్భంగా మండలంలోని తొత్తరమూడి గ్రామంలో శనివారం సత్యాల సత్యనారాయణ మెమోరియల్ ఫీల్డ్ లేబర్ కోపరేటివ్ సొసైటీ ఆధ్వర్యంలో మెడ్ యునైటెడ్ హాస్పిటల్ యాజమాన్యం ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆరోగ్యమే మహాభాగ్యమని ప్రతి ఒక్కరూ తమ ఆరోగ్యాన్ని సంరక్షించుకోవలసిన బాధ్యత తమపై ఉందని తెలిపారు. ప్రతి ఒక్కరు వైద్య శిబిరాన్ని వినియోగించుకోవాలని చించారు వైద్య శిబిరంలో కంటి దంత జనరల్ చిన్న పిల్లల లకు వైద్య సేవలు అందజేసి బిపి షుగర్ ఈసీజీ పరీక్షలు నిర్వహించారు. రోగులకు మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఫీల్డ్ లేబర్ కోపరేటివ్ సొసైటీ చైర్ పర్సన్ సత్యాల అరుణ కిరణ్ ముత్తాబత్తుల నీలకంఠం స్థానిక సర్పంచ్ వార జయ సావిత్రి పోలిశెట్టి రాజేష్ చిట్టూరి చిట్టూరి శ్రీనివాస్ మద్దాల సుబ్రహ్మణ్యేశ్వర రావు కాకర బాబ్జి కుడుపూడి బుజ్జి వార లక్ష్మీనరసింహారావు బిక్కిన బావి మద్దాల సుధీర్ రాజా వస్కా శ్యాంసుందర్ తదితరులు పాల్గొన్నారు

## చలివేంద్రం ప్రారంభించిన ఎమ్మెల్యే గిడ్డి

**అయినవిల్లి మార్చి 29 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)**



విఘ్నేశ్వరాలయ ప్రాంగణం లో ఏర్పాటు చేసిన చలివేంద్రం ను నియోజకవర్గ ఎమ్మెల్యే గిడ్డి సత్యనారాయణ ప్రారంభించారు. ఆలయాన్ని దర్శించేందుకు సుదూర ప్రాంతాల నుండి అధిక సంఖ్యలో వచ్చే భక్తులకు వేసవి దాహార్తిని తీర్చేందుకు చలివేంద్రం ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. ఎమ్మెల్యే సత్యనారాయణకు ఆలయ సిబ్బంది పూర్ణకుంభంతో స్వాగతం పలకగా అర్చకులు వేద ఆశీర్వచనం అందజేసి తీర్థ ప్రసాదాలను సమర్పించారు. దాతలు వేసవిలో చలివేంద్రాలను ఏర్పాటు చేసి తమ యొక్క దాతృత్వాన్ని చాటాలని కోరారు ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ కాకర శ్రీనివాస్ మద్దాల సుబ్రమణ్యేశ్వరరావు చిట్టూరి శ్రీనివాసరావు పోలిశెట్టి రాజేష్ సయ్యపరాజు సత్తిబాబు రాజు బడుగు భాస్కర్ జోగేష్ కుడిపూడి కల్లేపల్లి సుబ్బరాజు బుజ్జి సలాది బుచ్చిరాజు పెంద్ర రమేష్ కాకర శ్రీను బిక్కిన బాబి గుమ్మళ్ళ సాగర్ సరెళ్ళ సత్యనారాయణ మోర్త సత్తిబాబు మెల్లం సత్యనారాయణ మద్ద చంటి మద్దాల రాజా వస్కా శ్యాంసుందర్ అడపా నాగభూషణం జిత్తుక చిన్న తోటకూర సూరిబాబు రాజు నిమ్మకాయల



## ఘనంగా తెలుగుదేశం పార్టీ 43వ ఆవిర్భవ దినోత్సవం

**ముమ్మిడివరం మార్చి 29 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)**

ముమ్మిడివరం నియోజకవర్గం పరిధిలో ఘనంగా తెలుగుదేశం పార్టీ 43వ ఆవిర్భవ దినోత్సవం ఘనంగా నిర్వహించారు. మురమళ్ళ ముమ్మిడివరం తెలుగుదేశం పార్టీ క్యాం కార్యాలయం లో జెండాను ఆవిష్కరించి ,నందమూరి తారక రామారావు చిత్రపటానికి పూలమాలలు వేసి, తెలుగుదేశం పార్టీ నాయకుల మధ్య భారీ కేక్ కట్ చేసి నాయకులు కార్యకర్తలు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే చెల్లి వివేకానంద మాట్లాడుతూ ఆత్మ గౌరవ నినాదంతో పుట్టి తెలుగు ప్రజల జీవితాల్లో వెలుగులు నింపిన పార్టీ అన్ని అన్నారు. తెలుగు వాడి ఆత్మగౌరవాన్ని నిలబెట్టడం కోసం తెలుగుదేశం పార్టీని స్థాపించిన నందమూరి తారక రామారావును స్మరిస్తూ ఆయన సేవలను కొనియాడారు.రామారావు ముఖ్యమంత్రిగా ఎన్నో విప్లవాత్మక నిర్ణయాలు తీసుకుని ప్రజల ముందుకు వచ్చి ప్రజల వద్దకు పాలనను తీసుకువచ్చారని చెప్పారు.తరువాత నారా చంద్రబాబునాయుడు పార్టీ పగ్గాలు చేపట్టి పార్టీని మరింత బలోపేతం చేసి రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపించారని గుర్తు చేశారు.జాతీయ ప్రధాన కార్యదర్శిగా పగ్గాలు చేపట్టిన నారా లోకేష్ పార్టీ కుటుంబ సభ్యుల కోసం ప్రత్యేక శ్రద్ధ తీసుకుని కార్యకర్తలను కాపాడుతున్నారని పేర్కొన్నారు.అందరి సమిష్టి కృషితో తెలుగుదేశం పార్టీ కోటి సభ్యత్వాలు నమోదును దాటి అతిపెద్ద కుటుంబంగా మారిందని వివేకానంద పేర్కొన్నారు. అనంతరం తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు సత్తి నూకరాజుకి పార్టీ నాయకులు నూకరాజు కి శాలువా కప్పి, పూలమాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర టిడిపి కార్యదర్శి గుత్తుల సాయి,తెలుగుదేశం పార్టీ యువ నాయకుడు దాట్ల పృథ్వీరాజ్, ఎస్సీ కార్పొరేషన్ డైరెక్టర్ చెల్లి అశోక్,నాగిడి నాగేశ్వరరావు, గొల్ల కోటి దొరబాబు, దొమ్మేటి రమణ కుమార్ , ములపర్తి బాలకృష్ణ, కడలి నాగు, కట్ట సత్తిబాబు, అడబాల సతీష్ కుమార్ , సాగి రాజు సూరిబాబు రాజు, గంజా సుధాకర్ ,గొల్లపల్లి ధర్మారావు, పి రవివర్మ , పెద్దిరెడ్డి గోపాలకృష్ణ, చిక్కాల అంజిబాబు, ఏళ్ల ఉదయ్ ,గొల్లపల్లి గోపి, పిల్లి నాగరాజు, చింతలపూడి కొండబాబు, కుంచె శ్రీను, దంగేటి శ్రీను, నిమ్మకాయల విషు, కాశి లాజర్, దాట్ల బాబు, జనీపల్లి సత్యనారాయణ, గీసాల చంద్ర రావు,మెండి కమల, బొక్క రుక్మిణి, కుడిపూడి మల్లేశ్వరి, ప్రసన్న, రెడ్డి శ్రీను, చైతన్య వర్మ, కాకి మాణిక్యం, గోదాసి గణేష్ , మట్ట రాహుల్ , మట్ట సత్తిబాబు, శేట్, పాయసం చిన్ని, నీతిపూడి వంశీ, బూరుగు కళ్యాణ్, తోత్తర మోడీ జ్యోతి బాబు, జాబు సత్తిబాబు, తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## బోడసకుర్రు ఆక్వాజోన్ గ్రామ సభలో రసభస.....

**ఆక్వా చెరువులకు అనుమతులు ఇవ్వవద్దు : సర్పంచ్ విజయలక్ష్మి**

**అల్లవరం మార్చి 29 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)**






బోడసకుర్రు గ్రామంలో ఆక్వాజోన్ గ్రామ సభ నిర్వహించగా నూతన ఆక్వా చెరువులకు అనుమతులు ఇవ్వవద్దంటూ రసభస సాగింది. మత్స్యశాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన ఆక్వా జోన్ పై గ్రామ సభ గ్రామపంచాయతీ సర్పంచ్ రొక్కాల విజయలక్ష్మి నాగేశ్వరావు అధ్యక్షతన శనివారం నిర్వహించారు. గ్రామంలో 55.65 ఎకరాలు ఈ క్రాప్ లో నమోదు అయ్యి ఉండగా అ భూములను ఆక్వా జోన్ లో పెట్టడం రభసకు దారి తీసింది. దీనిపై గ్రామ ఉపసర్పంచ్ అడపా వెంకటేశ్వరావు, విశ్రాంతి రెవిన్యూ ఉద్యోగి ఆరవ చంటికి తీవ్ర వాగ్వాదం జరిగింది. గ్రామ సర్పంచ్ విజయలక్ష్మి మాట్లాడుతూ గ్రామంలో నూతన ఆక్వా చెరువులు తవ్వవద్దని, గ్రామంలో ఇప్పటికే భూగర్భ జలాలు కలుషితమై తాగునిటికి గ్రామ ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, చెరువు తవ్వకాలు చెయ్యకూడదని తీర్మానం చెయ్యాలని అధికారులకు సూచించారు. సర్పంచ్ సూచన మేరకు బోడసకుర్రు గ్రామంలో కొత్తగా చెరువు తవ్వకాలు చేయకుండా ప్రజల అభ్యంతరాల నేపథ్యంలో గ్రామపంచాయతీ తీర్మానం చేశారు. సభలో తీర్మానాన్ని పంచాయతీ కార్యదర్శి సింగంపల్లి దుర్గా శీను ప్రజలకు చదివి వినిపించారు. ఈ కార్యక్రమంలో పాలకవర్గ సభ్యులు చితం శ్రీను, బొంతు పల్లంరాజు, అయిల నాగేశ్వరావు, నాయకులు రొక్కాల నాగేశ్వరరావు, ముత్యాల బాబి, రోళ్ల శ్రీను, వస్కా రమేష్, ఎఫ్ డి ఓ అశ్విని సత్య, వీఆర్వోలు ఉల్లిస్, చిట్టిబాబు, మత్స్య శాఖ సిబ్బంది ఇందిరా, మొల్లేటి లక్ష్మీనరసింహం, అధిక సంఖ్యలో గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## రైతు బజార్ కు రైతుల ఎంపిక

**అయినవిల్లి మార్చి 29 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)**



రైతులు పండించే కూరగాయలను నేరుగా రైతు బజార్లో అమ్ముకునే విధంగా రైతులకు అవకాశం కల్పించినట్లు ఉద్యానవన శాఖ అధికారిణి లక్ష్మీ ప్రసన్న శనివారం తెలిపారు. మండలంలో వీరవల్లిపాలెం తొత్తరమూడి శానపల్లిలంక మడుపల్లి గ్రామాల నుండి అమలాపురం రైతు బజార్లో కూరగాయలు విక్రయించు కునేందుకు 15 మంది రైతులకు అవకాశం కల్పించినట్లు ఆమె వివరించారు. మండలంలో 287 హెక్టార్ లలో 150 మంది రైతులు కూరగాయ పంటలను సాగు చేస్తున్నారన్నారు. రైతులు సస్యరక్షణ నీటి యాజమాన్యం పద్ధతులను సమయానుకూలంగా పాటించి సంబంధిత అధికారుల సలహాలను పాటించి అధిక దిగుబడులను సాధించాలని రైతులకు సూచించారు.

## ఇందుపల్లి సర్పంచ్ అప్పాజీ కుటుంబానికి

## ఎమ్మెల్యే అయితాబత్తుల పరామర్శ

**అమలాపురం, మార్చి 29 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)**



మాతృ వియోగంతో బాధపడుతున్న ఇందుపల్లి సర్పంచ్ అప్పాజీ గారి కుటుంబాన్ని మరియు పేరూరు గ్రామానికి చెందిన ఆకుమర్తి రమేష్ గారి కుటుంబాన్ని పరామర్శించిన గౌరవ ఎమ్మెల్యే శ్రీ అయితాబత్తుల ఆనందరావు గారు, రాష్ట్ర టిడిపి కార్యనిర్వాహక కార్యదర్శి శ్రీ మెట్ల రమణ బాబు గారు, ఆముడా చైర్మన్ శ్రీ అల్లాడ స్వామి నాయుడు గారు, మాజీ ఎంపిపి శ్రీ బొర్రా ఈశ్వరరావు గారు, అమలాపురం రూరల్ మండల టిడిపి అధ్యక్షులు శ్రీ మల్లుల పొల్లయ్య గారు, బాలాజీ గారు మరియు తదితరులు

# ప్రవీణ్ కేసులో అన్ని కోణాలలో దర్యాప్తు

## ఏలూరు రేంజి ఐజి అశోక్ కుమార్




రాజమహేంద్రవరం, మార్చి 29 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)

పాస్టర్ ప్రవీణ్ పగడాల అనుమానాస్పద మృతి కేసును అన్ని కోణాలలో దర్యాప్తు చేస్తున్నామని ఏలూరు రేంజ్ ఐజి జివిజి అశోక్ కుమార్ తెలిపారు. స్థానిక ఎస్పీ కార్యాకయంలో శనివారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో పాస్టర్ ప్రవీణ్ పగడాల కేసులో దర్యాప్తు వివరాలను ఏలూరు రేంజ్ ఐజి అశోక్ కుమార్, తూర్పుగోదావరి జిల్లా ఎస్పీ డి నరసింహ కిషోర్ లు వెల్లడించారు. ఈ కేసుకు సంబందించి ప్రవీణ్ హైదరాబాదు నుండి బయలుదేరి, కొంతమూరు బ్రిడ్జి వద్ద మరణించిన ప్రాంతం వరకు సిసి పుటేజ్ ను సేకరించడం జరిగిందన్నారు. ప్రత్యేక టీమ్ తో ఈ కేసును దర్యాప్తు చేస్తున్నామన్నారు. పాస్టర్ పగడాల ప్రవీణ్ కుమార్ మృతికి సంబంధించి ప్రత్యక్షంగా గాని పరోక్షంగా గాని బెదిరించిన సాక్ష్యాలు, వీడియోలు ఎవరి వద్దనైనా, ఎటువంటి ఆధారాలు ఉన్నా సిట్ ఇంచార్జ్ శ్దేవ కుమార్, కొవ్వూరు డి.ఎస్.పి (%ూ౧%-9440796620) గారికి సమర్పించాలని సూచించారు. ఈ కేసులో దర్యాప్తు పురోగతిని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు పోలీసు ఉన్నతాధికారులతో ఎప్పటికప్పుడు సమీక్షిస్తున్నారు అని చెప్పారు. ఈ కేసు దర్యాప్తుకు సంబంధించి ఎటువంటి వదంతులు, అవాస్తవాలు సోషల్ మీడియాలో ప్రచారం చేయరాదు తప్పుడు ప్రచారాలను వ్యాప్తి చేసి ప్రజలను రెచ్చ కొడితే చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. హైదరాబాద్ నుంచి ప్రవీణ్ మరణించిన ప్రాంతం వరకు వీడియోలను మీడియాకు ప్రదర్శించారు. ప్రాధమిక పోస్టు మార్టం రిపోర్ట్ తో పాటు పూర్తి రిపోర్టు వచ్చిన తర్వతే ప్రవీణ్ మృతిపై ఒక అభిప్రాయానికి రాగలమన్నారు.

# 32 మంది గ్రామ సర్వేయర్లకు డ్రోన్ ఆపరేషన్ లో శిక్షణ పూర్తి

## ఏప్రిల్ మొదటి వారంలో మరో విడత శిక్షణ - జిల్లా కలెక్టర్ మహేష్ కుమార్



అమలాపురం, మార్చి 29 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)

జిల్లా లో 32 మంది గ్రామ సర్వేయర్లకు డ్రోన్ ఆపరేషన్లపై శిక్షణ ఇవ్వడం జరిగిందని జిల్లా కలెక్టర్ ఆర్.మహేష్ కుమార్ తెలిపారు. శుక్రవారం అమలాపురం కలెక్టరేట్లోని కలెక్టర్ ఛాంబర్ లో డ్రోన్లను ఎగరవేయడంలో శిక్షణ పూర్తి చేసుకున్న 32 మంది గ్రామ సర్వేయర్లకు ఆయన శిక్షణకు సంబంధించిన సర్టిఫికెట్లు, లైసెన్సులను అందజేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ డ్రోన్ టెక్నాలజీ ప్రస్తుత ఆధునిక యుగంలో అత్యంత కీలకమైన సాధనంగా మారిందని డ్రోన్ల ను ఉపయోగించడం ద్వారా వివిధ రంగాల్లో విప్లవాత్మక మార్పులు తీసుకురావచ్చని అన్నారు. డ్రోన్లను భూమి పర్యవేక్షణ, వ్యవసాయం ,నిర్మాణరంగం, అగ్ని ప్రమాదాల నిర్వహణ, సైనిక పరిశీలన, పర్యావరణ పరిరక్షణ వంటి అనేక రంగాలలో విస్తృతంగా ఉపయోగిస్తున్నారన్నారు. డ్రోన్ టెక్నాలజీ అత్యంత సమర్థవంతంగా సమయాన్ని ఆదా చేస్తూ, ఖర్చులను తగ్గించి, సమర్థమైన ,సురక్షితమైన పరిస్థితులను అందిస్తుందన్నారు. జిల్లాలో డ్రోన్ టెక్నాలజీని అందిపుచ్చుకొని పనులను సులభతరం చేసేందుకు శిక్షణ పొందిన డ్రోన్ ఆపరేటర్లను తయారు చేయాలనే ఉద్దేశంతో మొదటగా 32 మంది విలేజ్ సర్వేయర్లకు విజయవాడకు చెందిన డ్రోగో డ్రోన్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ ద్వారా 5 రోజులపాటు శిక్షణ ఇప్పించడం జరిగిందన్నారు. సంబంధిత సంస్థ 3 రోజులు థియరీ తరగతులు నిర్వహించి 2 రోజులు ప్రాక్టికల్ గా డ్రోన్లను ఎగురవేయడంపై శిక్షణ ఇచ్చారన్నారు. శిక్షణ పూర్తి చేసుకున్న వారికి లాగ్ బుక్స్, సర్టిఫికెట్లు, డీజీసీఏ లైసెన్సులు జారీ చేయడం జరిగిందన్నారు. శిక్షణ పూర్తి చేసుకున్న విలేజ్ సర్వేయర్లు జిల్లాలో భూముల సర్వే , ఆక్రమణకు గురైన భూములు, అక్రమ ఇసుక తవ్వకాలు, వరదల సమయంలో పర్యవేక్షణ, ఆహార అందించడం తదితర కార్యక్రమాల నిర్వహణలో వినియోగించుకుంటామన్నారు. ఏప్రిల్ మొదటి వారంలో కర్నూలుకు చెందిన ఐఐటిడిఎం(ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ డిజైన్ అండ్ మ్యానుఫ్యాక్చరింగ్) ఆధ్వర్యంలో జిల్లాలోని స్వయం సహాయక సంఘాల మహిళలు, వ్యవసాయ నేపథ్యమున్న విద్యార్థులు, విలేజ్ సర్వేయర్లు సుమారు 120 మందికి డ్రోన్ ఆపరేషన్లపై అమలాపురం కలెక్టరేట్లో శిక్షణ ఇవ్వడానికి సన్నాహాలు చేస్తున్నామన్నారు. శిక్షణ పొందిన వారు సొంతంగా డ్రోన్ కొనుగోలు చేసి వ్యవసాయ క్షేత్రాల్లో పురుగు మందులు చల్లడం వంటి కార్యక్రమాలు నిర్వహించడం ద్వారా స్వయంఉపాధి పొందే విధంగా ప్రోత్సహిస్తామన్నారు. గత ఫిబ్రవరి నెలలో జరిగిన అంతర్వేది ఉత్సవాల్లో డ్రోన్లను ఎగరవేసి పర్యవేక్షించడం ద్వారా ఎటువంటి ప్రమాదాలు జరగకుండా నివారించగలిగామన్నారు. డ్రోన్లలో మైక్రో, మినీ ,స్మాల్, లార్జ్, వెరీ లార్జ్ అని కేటగిరీలు ఉంటాయని మైక్రో మినీ డ్రోన్లను ఎగరవేసేందుకు ఎటువంటి లైసెన్సులు అవసరం లేనప్పటికీ చిన్న కేటగిరి డ్రోన్ ల నుంచి పెద్ద పరిమాణంలోని డ్రోన్లను ఎగరవేయాలి అంటే డీజీసీఏ జారీ చేసిన లైసెన్సులు తప్పనిసరీ అని స్పష్టం చేశారు. అందుకోసమే జిల్లా యంత్రాంగం ప్రత్యేక దృష్టి పెట్టి వ్యవసాయ రంగంలో ఉపయోగించే చిన్న డ్రోన్లను ఆపరేట్ చేసే అంశంపై శిక్షణ ఇప్పించడంతోపాటు శిక్షణ పొందిన వారికి లైసెన్సులు ఇప్పించడం జరుగుతుందన్నారు.జిల్లాలో ఇప్పటికే భూమి సర్వే, ధాన్యం సేకరణ, ఆక్రమిత భూముల సర్వే, వరదల విశ్లేషణ, అక్రమ ఇసుక తవ్వకాలను నివారించడం, ఉత్సవాల సమయంలో పర్యవేక్షణ, వంటి వాటిలో డ్రోన్లను వినియోగిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో డ్రోన్ శిక్షకుడు లీర్తి, విలేజ్ సర్వేయర్లు తదితరులు పాల్గొన్నారు.

# అమలాపురంలో ఘనంగా టిడిపి ఆవిర్భావ దినోత్సవం






అమలాపురం, మార్చి 29 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)

తెలుగుదేశం పార్టీ 43వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు అమలాపురం అసెంబ్లీ నియోజకవర్గంలో ఘనంగా నిర్వహించారు. స్థానిక హౌసింగ్ బోర్డు కాలనీలోని పార్టీ కార్యాలయం వద్ద శాసనసభ్యులు అయితాబత్తుల ఆనందరావు తెలుగుదేశం పార్టీ పతాకాన్ని ఆవిష్కరించారు. జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షురాలు శ్రీమతి రెడ్డి అనంతలక్ష్మి సుబ్రహ్మణ్యం, రాష్ట్ర టిడిపి కార్యనిర్వాహక కార్యదర్శి మెట్ల రమణబాబు, అముడా ఛైర్మన్ అల్లాడ స్వామినాయుడు స్వర్గీయ ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. తెలుగుదేశం పార్టీ యొక్క విశిష్టతను తెలుపుతూ రూపొందించిన వీడియో స్క్రీన్ పై ప్రదర్శించడం జరిగింది. అనంతరం స్థానిక నల్లవంతెన వద్ద గల ఎన్టీఆర్ విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. అలాగే స్థానిక గడియార స్థంభం సెంటర్లో తెలుగుదేశం పార్టీ పతాకావిష్కరణ చేసి, ఎన్టీఆర్ విగ్రహానికి నివాళులర్పించారు. అనంతరం గడియార స్థంభం సెంటర్లో టిడిపి నాయకులు భాస్కర్ల రామకృష్ణ ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని ఎమ్మెల్యే ఆనందరావు ప్రారంభించారు. రాష్ట్ర క్షత్రియ కార్పోరేషన్ డైరక్టర్ దెందుకూరి సత్తిబాబురాజు, రాష్ట్ర శెట్టిబలిజ కార్పోరేషన్ డైరక్టర్ కదలి వెంకటేశ్వరరావు, రాష్ట్ర టిడిపి కార్యదర్శి పెచ్చెట్టి చంద్రమౌళి, తెలుగు మహిళ అధ్యక్షురాలు శ్రీమతి పెచ్చెట్టి విజయలక్ష్మి, మాజీ జడ్పిటిసి శ్రీమతి అధికారి జయవెంకట లక్ష్మి, తెలుగుదేశం పార్టీ నాయకులు మట్టా మహాలక్ష్మి ప్రభాకర్, మల్లుల పోలయ్య, తిక్కిరెడ్డి నేతాజీ, మాకిరెడ్డి పూర్ణిమ, బొర్రా ఈశ్వరరావు, జంగా అబ్బాయి వెంకన్న, మంద గెద్దయ్య, నడింపల్లి ఉదయ బాబు, యెరుబండి వెంకటేశ్వరరావు, నల్లా మల్లిబాబు, మంథా ఫణి, బొర్రా వెంకటేశ్వరరావు, గెల్లా మీనా కుమారి, భాస్కర్ల రామకృష్ణ, నల్లా చిట్టి, వాకపల్లి స్వామినాయుడు, నల్లా సుబ్బారావు, వలవల శివరావు, దేవరపల్లి శాంతికుమార్, వేగిరాజు వెంకటరాజు, ముత్తాబత్తుల రమణ, నియోజకవర్గ నలుమూలల నుండి తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.







# ఐటిడిపి అధ్యక్షుడు మధుర రాజేష్ భౌతిక ఖాయంపై తెలుగుదేశం పార్టీ జెండాను ఉంచి నివాళులర్పించిన ఎమ్మెల్యే ఆనందరావు

అమలాపురం, మార్చి 29 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)

అకాల మరణం చెందిన ఉప్పలగుప్తం మండల ఐటిడిపి అధ్యక్షుడు మధుర రాజేష్ భౌతిక ఖాయంపై తెలుగుదేశం పార్టీ జెండాను ఉంచి నివాళులర్పించిన గౌరవ ఎమ్మెల్యే శ్రీ అయితాబత్తుల ఆనందరావు గారు, రాష్ట్ర టిడిపి కార్య నిర్వాహక కార్యదర్శి శ్రీ మెట్ల రమణబాబు అమూడా ఛైర్మన్ శ్రీ అల్లాడ స్వామి నాయుడు, మాజీ జడ్పిటిసి శ్రీ దేశంశెట్టి లక్ష్మీనారాయణ, మాజీ ఎంపీపీ శ్రీ బొర్రా ఈశ్వరరావు,౹ కూటమి నాయకులు కార్యకర్తలు. పాల్గొన్నారు.

# కోనసీమలో కోకో ఉత్పత్తులను ప్రాసెసింగ్ యూనిట్

## - జిల్లా కలెక్టర్ మహేష్ కుమార్



అమలాపురం, మార్చి 29 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)

జిల్లా వ్యాప్తంగా 2,400 ఎకరాల్లో సాగవుతున్న కోకో పంట ఉత్పత్తులకు ఒకచోట ప్రాసెసింగ్ యూనిట్ నెలకొల్పేందుకు యోచన చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ ఆర్. మహేష్ కుమార్ తెలిపారు. శనివారం అమలాపురం కలెక్టరేట్ లో జిల్లా స్థాయి కోకో కమిటీ సమావేశం జిల్లా కలెక్టర్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులకు ప్రాసెసింగ్ యూనిట్ల నిర్వహణ తీరు పట్ల సరైన అవగాహన లేక గిట్టుబాటు ధరలు పొందలేకపోతున్నారని ఈ నేపథ్యంలో జిల్లా అంతటికి ఒకే చోట ప్రాసెసింగ్ యూనిట్ నెలకొల్పి రైతులకు కాయ రూపంలోనే గిట్టు బాటు ధరలు కల్పించాలన్నారు. జిల్లా అంతటికి ఒకే చోట ప్రాసెసింగ్ యూనిట్ నెలకొల్పేందుకు శాస్త్రీయ విధానాలపై ప్రయోగాత్మకంగా అధ్యయనంచేయనున్నట్లు వెల్లడించారు. రైతులు నేరుగా కోకో కాయను ఈ ప్రాసెసింగ్ యూనిట్ కు తరలించి గుజ్జును విక్రయించుకునే అవకాశం కల్పించే దిశగా కమిటీ చర్యలు చేపట్టాలని సూచించారు. యూనిట్ నెలకొల్పేందుకు వివిధ రకాల కోకో ప్రాసెసింగ్ యూనిట్లు సహకారం, ఉద్యాన విశ్వవిద్యాలయం సాంకేతిక సహకారం కోరాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉద్యాన అధికారి బి.వి.రమణ, కృషి వల ప్రతినిధి అడ్డాల గోపాలకృష్ణ, రమ్య ఫుడ్స్ ప్రతినిధులు సుబ్బారెడ్డి, శ్రీనివాసరెడ్డి, అభ్యుదయ రైతు గుత్తుల సూర్యప్రకాష్, ఉద్యాన అధికారి దిలీప్ తదితరులు పాల్గొన్నారు.

# వెదిరేశ్వరంలో మసీదును ప్రారంభించిన ఎమ్మెల్యే సత్యానందరావు



రావులపాలెం, మార్చి 29 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)

రావులపాలెం మండలం వెదిరేశ్వరం గ్రామంలో ముస్లిం సంఘం ఆధ్వర్యంలో నూతనంగా నిర్మించిన మస్జిద్ ఎ అఫ్రోజ్ మసీదును కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా జరిగిన ప్రార్ధనలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగు రైతు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆకుల రామకృష్ణ, డీసీఎంఎస్ మాజీ చైర్మన్ కె.వి. సత్యనారాయణ రెడ్డి, చిలువూరి సతీష్ రాజు, మాజీ సర్పంచ్ సయ్యపరాజు రామకృష్ణరాజు, ఎంపీటీసీ గంటా సుబ్బారావు, సాయి రాజు, సాధనాల శ్రీనివాస్, చిట్టూరి శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# 30న విశ్వావసు నామ సంవత్సర ఉగాది కవి సమ్మేళనం

రావులపాలెం, మార్చి 29 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)

ఈనెల 30న భీమవరం భీమేశ్వరస్వామి దేవస్థానంలో శ్రీరామరాజ భూషణ సాహిత్య పరిషత్ ఆధ్వర్యంలో శ్రీవిశ్వావసు నామ సంవత్సర ఉగాది కవి సమ్మేళనం నిర్వహిస్తున్నట్లు పరిషత్ అధ్యక్ష, కార్యదర్శులు నడింపల్లి వెంకట్రామరాజు, రాయప్రోలు భగవాన్, భట్టిప్రోలు శ్రీనివాసరావు, కట్రేడ్డి సత్యనారాయణ తెలిపారు. సాయంత్రం 6.30 గంటలకు కవిపరబృతములు బ్రహ్మశ్రీ కందుకూరి రామకృష్ణ సూర్యనారాయణ, ఆచార్య, డా అద్దంకి శ్రీ నివాస్, డా ఎస్టివి రాజగోపాలాచార్యులు, బ్రహ్మశ్రీ చిలకమర్తి సుబ్రహ్మణ్యశాస్త్రి, ఇందుకూరి లక్ష్మీపతిరాజు, డా జి రామకృష్ణంరాజు, సరికొండ నరసింహరాజు, పెరవలి మహాలక్ష్మి భ్రమరాంబ, అల్లూరి రవివర్మలచే కవి సమ్మేళనం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. డా ముదునూరి గోపాల కృష్ణంరాజు, డా సిరియాల గౌతమ్, డా కోసూరి రామలక్ష్మి, డా యిర్రింకి లక్ష్మి, డా ప్రియాంకవర్మ, డా ప్రియాంక చుండూరి తదితరులు హాజరు కానున్నారని తెలిపారు.

తెలుగురాష్ట్రం దినపత్రిక

# సుక్మా జిల్లాలో భారీ ఎన్‌కౌంటర్..

## 16 మంది మావోయిస్టుల మృతి

ఛత్తీస్‌గఢ్ : దండకారణ్యంలో శనివారం ఉదయం భారీ ఎన్‌కౌంటర్ జరిగింది. ఛత్తీస్‌గఢ్‌లోని సుక్మా జిల్లాలో భద్రతా బలగాలకు, మావోయిస్టులకు మధ్య ఎదురు కాల్పులు చోటుచేసుకున్నాయి. ఈ ఘటనలో 16 మంది మావోయిస్టులు మృతి చెందారు. స్థానిక గోగుండా కొండపై మావోయిస్టుల కదలికలు ఉన్నాయన్న సమాచారంతో పోలీసులు కూంబింగ్ నిర్వహించారు. ఈక్రమంలో మావోయిస్టులు కాల్పులకు దిగారు. ఎదురుకాల్పులు జరిపిన పోలీసులు 16 మందిని హతమార్చారు. ఇద్దరు భద్రతా సిబ్బందికి గాయాలయ్యాయి. కెర్లపాల్ పోలీస్‌స్టేషన్ పరిధిలో కాల్పులు చోటుచేసుకున్నట్లు పోలీసు ఉన్నతాధికారులు వెల్లడించారు. డిస్ట్రిక్ట్ రిజర్వ్‌గార్డ్, సెంట్రల్ రిజర్వ్ పోలీస్ ఫోర్స్ బలగాలు ఈ ఆపరేషన్‌లో పాల్గొన్నట్లు తెలిపారు. గాయపడిన సిబ్బంది డీఆర్‌జీ విభాగానికి చెందిన వారిగా పేర్కొన్నారు.



### భారీగా ఆయుధాలు స్వాధీనం

సంఘటనా స్థలం నుంచి 16 మృతదేహాలను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. భారీ మొత్తంలో ఆయుధాలను స్వాధీనం చేసుకున్నట్లు బస్తర్ రేంజ్ ఐజీ సుందర్ రాజ్ మీడియాకు తెలిపారు. పెద్ద సంఖ్యలో ఏకే-47 రైఫిల్స్‌తోపాటు, సెల్ఫ్ లోడింగ్ రైఫిల్ (ఎస్ఎల్ఆర్), ఇన్సాస్, రాకెట్ లాంచర్, బరెల్ గ్రనేడ్ లాంచర్ (బీజీఎల్)లను స్వాధీనం చేసుకున్నట్లు వెల్లడించారు. ప్రస్తుతం ఇంకా ఆపరేషన్ కొనసాగుతోందని మృతుల సంఖ్య పెరిగే అవకాశముందని ఆయన పేర్కొన్నారు.

### మావోయిస్టుల దుశ్చర్య.. ఐఈడీ పేలి ఇద్దరు చిన్నారుల మృతి

ఛత్తీస్‌గఢ్‌లోని బీజాపూర్ జిల్లాలో మావోయిస్టులు దుశ్చర్యకు పాల్పడ్డారు. వారు అమర్చిన ఐఈడీ పేలిన ఘటనలో ఇద్దరు చిన్నారులు మృతి చెందగా.. మరో మహిళకు తీవ్ర గాయాలయ్యాయి. ఈమేరకు బీజాపూర్ పోలీసులు వెల్లడించారు. అటవీ ప్రాంతంలోకి వెళ్లే మార్గంలో మావోయిస్టులు గతంలో ఐఈడీ అమర్చారు. అడవిలో పండ్లు ఏరుకునేందుకు తన పిల్లలతో కలిసి వెళ్లిన మహిళ తిరిగి ఇంటికి వస్తుండగా.. అనుకోకుండా దానిపై కాలు వేయడంతో ఒక్కసారిగా అది పేలిపోయింది. ఈ ఘటనలో ఆమెకు తీవ్ర గాయాలు కాగా.. ఇద్దరు పిల్లలు ప్రాణాలు కోల్పోయారు. స్థానికులు ఆమెను దగ్గర్లోని కమ్యూనిటీ హెల్త్ సెంటర్‌కు తరలించి చికిత్స అందిస్తున్నారు.

## రైల్వే టికెట్ కౌంటర్‌లో కొన్నా..

# ఆన్‌లైన్‌లో క్యాన్సిల్ చేసుకోవచ్చు!

**ముంబయి: కేంద్ర రైల్వేశాఖ ప్రయాణికుల కోసం మరో సదుపాయం అమలుచేస్తున్నట్లు రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ్ పేర్కొన్నారు. ప్రయాణికులు ఇకపై తమ టిక్కెట్లను రద్దు చేసుకోవడానికి స్టేషన్‌కు వెళ్లాల్సిన అవసరం లేదన్నారు. రైల్వే టికెట్ కౌంటర్‌లో కొన్నా.. దానిని ఆన్‌లైన్‌లో క్యాన్సిల్ చేసుకునే సదుపాయం కల్పిస్తున్నట్లు తెలిపారు.**



ఐఆర్‌సీటీసీ వెబ్‌సైట్‌లో లేదా 139కి ఫోన్ చేసి టికెట్ రద్దు చేసుకోవచ్చన్నారు. రిఫండ్స్ కోసం మాత్రం రిజర్వేషన్ కేంద్రాలకు వెళ్లాల్సిఉంటుందని తెలిపారు. తాము తీసుకుంటున్న ఈ చర్య వల్ల దేశవ్యాప్తంగా ఉన్న లక్షల మంది రైలు ప్రయాణికుల సమయం, శ్రమ ఆదా అవుతుందని భావిస్తున్నట్లు వెల్లడించారు. సాధారణంగా ప్రయాణికులు టిక్కెట్లను రద్దు చేసుకోవడానికి, సొమ్ము వాపసు పొందడానికి రైల్వే కౌంటర్లకు తిరిగి వెళ్లాల్సిఉండడంతో.. దీనికి చాలా సమయం పడుతుంది. ప్రస్తుతం ఆన్‌లైన్ టికెట్ రద్దు సదుపాయం ద్వారా ఇబ్బందిలేకుండా సులభంగా టికెట్లను రద్దు చేసుకోవచ్చు. ప్రభుత్వ సంస్థలను డిజిటలైజేషన్ వైపు తీసుకువెళ్లాలనే ఉద్దేశంలో భాగంగానే ఈ చర్యలు తీసుకుంటున్నట్లు కేంద్రమంత్రి పేర్కొన్నారు.

### కౌంటర్-టికెట్ రద్దు చేసుకునే విధానం

ముందుగా ఐఆర్‌సీటీసీ వెబ్‌సైట్‌లోకి వెళ్లాలి. అక్కడ MORE అనే ఆప్షన్‌కు వెళ్లి కౌంటర్ టికెట్ క్యాన్సిలేషన్‌ను క్లిక్ చేయాలి. దీంతో కౌంటర్ టికెట్ క్యాన్సిలేషన్ పేజీ ఓపెన్ అవుతుంది.

PNR నంబర్, రైలు నంబర్‌ను క్యాప్చాతో పాటు నమోదు చేయాలి. నియమాలు, విధానాలు నిర్ధరించుకొని చెక్‌బాక్స్‌ను ఎంచుకోవాలి. సబ్మిట్ పై క్లిక్ చేసిన తర్వాత, బుకింగ్ సమయంలో ఇచ్చిన మొబైల్ నంబర్‌కు %ఊ% వస్తుంది. ఈ ఓటీపీని నమోదు చేసి సబ్మిట్ చేయాలి. ఓటీపీని ధ్రువీకరించిన తర్వాత పీఎన్ఆర్ వివరాలు స్క్రీన్‌పై కనిపిస్తాయి.

వివరాలను ధ్రువీకరించి, పూర్తి రద్దు కోసం 'టికెట్ రద్దు చేయండి' అనే ఆప్షన్‌పై క్లిక్ చేయాలి. వెంటనే మనకు రావాల్సిన వాపసు మొత్తం స్క్రీన్‌పై కనిపిస్తుంది.

పీఎన్ఆర్ వాపసు వివరాలతో ఫోన్‌కు ఎస్ఎంఎస్ వస్తుంది. దానిని సమీపంలోని స్టేషన్ కౌంటర్లలో చూపించి వాపసు డబ్బును పొందవచ్చు.

### కౌంటర్-టికెట్ రద్దు నియమాలు

బుకింగ్ సమయంలో చెల్లుబాటు అయ్యే మొబైల్ నంబర్ అందిస్తేనే ఆన్‌లైన్ రద్దు వర్తిస్తుంది.

సాధారణ పరిస్థితులలో మాత్రమే కౌంటర్ టిక్కెట్ల రద్దు, వాపసును అనుమతిస్తారు. రైలు ఆలస్యం, రద్దు సమయాల్లో ఇది వర్తించదు.

## మరోసారి భారత్ సాయం..

# మయన్మార్‌కు 80 మంది ఎన్డీఆర్ఎఫ్ సిబ్బంది

**మయన్మార్ : భారీ భూకంపాలతో మయన్మార్, థాయ్‌లాండ్‌లు వణిపోతున్నాయి. అక్కడి ప్రజల జీవనవిధానం అస్తవ్యస్తంగా మారింది. ఇప్పటివరకు మయన్మార్‌లో 1000 మందికి పైగా మంది ప్రాణాలు కోల్పోయారు. ప్రకృతి విపత్తుతో అల్లాడిపోతున్న ఆ దేశానికి సాయం చేసేందుకు మరోసారి భారత్ ముందుకొచ్చింది. 80 మంది ఎన్డీఆర్ఎఫ్ సిబ్బందిని అక్కడికి పంపనుంది. ఈ విషయాన్ని సంబంధిత అధికారులు వెల్లడించారు.**



"మయన్మార్‌కు సాయం అందించేందుకు భారత్ సిద్ధమైంది. ఈవిషయంపై సమావేశమై చర్చించాం. సహాయక చర్యల్లో పాల్గొనేందుకు సిద్ధమయ్యారు. మరికొన్ని గంటల్లో 80 మంది ఎన్డీఆర్ఎఫ్ సిబ్బంది అక్కడికి బయలుదేరనున్నారు" అని సీనియర్ అధికారి ఒకరు మీడియాకు తెలిపారు. కాగా.. శుక్రవారం అర్ధరాత్రి దాటిన తర్వాత 4.2 తీవ్రతతో మయన్మార్‌లోని భూమి కంపించినట్లు అధికారులు వెల్లడించారు. భూకంపం కారణంగా వెయ్యి మందికి పైగా చనిపోయారు. మరో 2 వేల మందికి పైగా ప్రజలు తీవ్రంగా గాయపడ్డారు. ఓ భారీ భవంతి కూలిన ఘటనలో దాదాపు 100 మంది నిర్మాణ కార్మికులు గల్లంతయ్యారు. ఈ విపత్తు కారణంగా మృతుల సంఖ్య 10వేలు దాటే అవకాశం ఉందని అమెరికా ఏజెన్సీ హెచ్చరించింది. ఈక్రమంలోనే బాధిత దేశానికి భారత్ ఆపన్నహస్తం అందిస్తోంది. ఇప్పటికే 'ఆపరేషన్ బ్రహ్మ' కింద మయన్మార్‌కు 15 టన్నుల సహాయక సామగ్రిని పంపించింది. టెంట్లు, దుప్పట్లు, స్లీపింగ్ బ్యాగులు, జనరేటర్లు ఆహార ప్యాకెట్లను అందించింది. అమెరికా, ఇండోనేషియా, చైనా కూడా అవసరమైన సాయం అందిస్తామని ప్రకటించాయి. ప్రభావిత దేశాలకు సహాయక సామగ్రి పంపుతున్నామని ఐక్యరాజ్యసమితి జనరల్ సెక్రటరీ ఆంటోనియో-గుటెరస్ వెల్లడించారు. ఈనేపథ్యంలోనే మరోసారి మయన్మార్‌ను ఆదుకునేందుకు సిద్ధమైన భారత్.. 80 మంది ఎన్డీఆర్ఎఫ్ సిబ్బందిని అక్కడి సహాయక చర్యల్లో భాగం చేయనుంది. మయన్మార్‌లోని పరిస్థితిపై స్పందించిన ప్రధాని నరేంద్ర మోదీ 'ఎక్స్' వేదికగా ఆందోళన వ్యక్తంచేశారు.

## ప్రజాస్వామ్య ప్రక్రియపై

# కేంద్రం చిన్నచూపు : ప్రియాంక గాంధీ



**ముంబయి: పార్లమెంటులో సరైన చర్చలు జరగకుండా భాజపా అడ్డుకుంటోందని కాంగ్రెస్ అగ్రనాయకురాలు ప్రియాంకా గాంధీ వాద్రా విమర్శించారు. చర్చలను ఏలాగైనా నివారించేందుకు కేంద్ర ప్రభుత్వం వివిధ వ్యూహాలు పన్నుతోందన్నారు.**

పార్లమెంటు బయట మీడియాతో మాట్లాడిన ప్రియాంక.. ప్రజాస్వామ్య ప్రక్రియను కేంద్రం చిన్నచూపు చూస్తోందని దుయ్యబట్టారు. "గత కొన్ని పార్లమెంటు సమావేశాలను గమనిస్తున్నా. ఏవిధంగానైనా చర్చలను అడ్డుకోవడమే వారి విధానంగా కనిపిస్తోంది. ఏదైనా అంశంపై విపక్షాలు నిరసనలు చేయబోయే సమయంలో వారిని రెచ్చగొట్టడం, విపక్ష నేతను మాట్లాడకుండా అడ్డుకోవడం కొనసాగుతోంది" అని ప్రియాంకా గాంధీ వాద్రా పేర్కొన్నారు. ఎంపీల సాక్షిగా.. పార్లమెంటు కార్యకలాపాలను ప్రజాస్వామ్య ప్రక్రియలో కొనసాగించకుండా కేంద్రం అడ్డుకోవడం విచారకరమన్నారు.

## సభలో మాట్లాడటానికి సమయమిస్తే

# రాహుల్ వియత్నాంలో ఉన్నారు: అమిత్ షా



**ముంబయి: లోక్‌సభలో తనకు మాట్లాడేందుకు సమయం ఇవ్వడం లేదని విపక్షనేత రాహుల్ గాంధీ ఆరోపించిన సంగతి తెలిసిందే. తాజాగా దీనిపై కేంద్ర హోంమంత్రి అమిత్ షా స్పందించారు. సభలో మాట్లాడే సమయంలో ఆయన వియత్నాంలో ఉన్నారని వ్యాఖ్యానించారు.**

శుక్రవారం 'టైమ్స్ నౌ సమ్మిట్ 2025'లో షా పాల్గొని పలు అంశాలపై మాట్లాడారు. 'సభలో మాట్లాడటానికి నియమాలు ఉన్నాయనే సంగతి బహుశా ప్రతిపక్ష నాయకుడికి తెలియకపోవచ్చు. సభలను ఇష్టానుసారం నడపలేము. బడ్జెట్‌పై చర్చల్లో మొత్తం సమయంలో 42 శాతం సమయం ఆయనకే ఇచ్చారు. పార్లమెంటులో చర్చ జరుగుతున్నప్పుడు ఆయన వియత్నాంలో ఉన్నారు. తిరిగి వచ్చి మాట్లాడతానని పట్టుబట్టారు. పార్లమెంటు అన్నది వారి పార్టీలా కాకుండా, నిబంధనలకు అనుగుణంగా నడుస్తోంది. వారు సభా నియమాలు, నిబంధనలు పాటించాలి' అని షా పేర్కొన్నారు. ఇక, దేశంలో ఎమర్జెన్సీ లాంటి పరిస్థితి నెలకొందని ప్రతిపక్షాలు చేస్తున్న ఆరోపణల గురించి రిపోర్టర్ అడిగిన ప్రశ్నకు షా బదులిస్తూ.. నిజంగా ఎమర్జెన్సీ ఉంటే కాంగ్రెస్ నేతలు జైల్లో ఉండేవారన్నారు. కర్ణాటక ప్రభుత్వం కాంట్రాక్టుల్లో ముస్లింలకు 4 శాతం కోటా ప్రకటించడాన్ని షా తప్పుబట్టారు. ఓటు బ్యాంకు రాజకీయాల కోసం హస్తం పార్టీ మతం ప్రాతిపదికన కాంట్రాక్టులు ఇవ్వడం సమంజసం కాదన్నారు. ఈసందర్భంగా తమిళనాడులో జరిగే ఎన్నికల్లో భాజపా విజయం సాధిస్తుందన్నారు.

## పరిమితి దాటితే వాతే..

# ఏటీఎం విత్‌డ్రాపై 23 ఛార్జీ



**ముంబయి: ఏటీఎంలో లావాదేవీ ఇక భారం కానుంది. నెలవారీ ఉచిత పరిమితి దాటిన తర్వాత ఒక్కో లావాదేవీపై రూ.23 చొప్పున వసూలు చేసుకునేందుకు రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా బ్యాంకులకు అనుమతిచ్చింది. మే 1 నుంచి పెరిగిన ఛార్జీలు అమల్లోకి రానున్నాయి.**

సాధారణంగా కస్టమర్లకు ఒక నెలలో సొంత బ్యాంకు ఏటీఎం నుంచి ఐదు లావాదేవీలు (నగదు, బ్యాలెన్స్ ఎంక్వైరీ, మినీ స్టేట్‌మెంట్) ఉచితంగా పొందొచ్చు. అదే వేరే బ్యాంకు ఏటీఎం నుంచి అయితే మెట్రో ప్రాంతాల్లో 5 లావాదేవీలు, ఇతర ప్రాంతాల్లో 3 లావాదేవీలకు అనుమతిస్తారు. ఈ పరిమితి దాటితే లావాదేవీ రుసుము చెల్లించాల్సి ఉంటుంది. ప్రస్తుతం ఒక్కో లావాదేవీకి రూ.21 చొప్పున ఖాతాదారుల నుంచి రుసుము వసూలు చేస్తున్నారు. ఆర్‌బీఐ తాజాగా అనుమతించిన నేపథ్యంలో ఆ మొత్తం రూ.23కి పెరగనుంది. ఒకప్పుడు బ్యాంకింగ్ సేవల్లో విప్లవాత్మకంగా భావించిన ఏటీఎంలు.. ఇప్పుడు డిజిటల్ చెల్లింపుల పెరుగుదలతో సవాళ్లను ఎదుర్కొంటున్నాయి. ఆన్‌లైన్ వాలెట్లు, యూపీఐ లావాదేవీలు పెరగడంతో ఏటీఎంల నుంచి నగదు ఉపసంహరణ గణనీయంగా తగ్గింది. ప్రభుత్వ గణాంకాల ప్రకారం 2013-14లో డిజిటల్ చెల్లింపులు రూ.952 లక్షల కోట్లు ఉండగా, 2022-23 నాటికి ఇది రూ.3,658 లక్షల కోట్లకు చేరుకుంది. తాజా ఫీజు పెంపు నేపథ్యంలో ఇప్పటికీ నగదు లావాదేవీలపై ఆధారపడే వినియోగదారులపై భారం పడే అవకాశం ఉంది. ఇది వారిని డిజిటల్ చెల్లింపుల వైపు నడిపించే అవకాశం ఉందని నిపుణులు అభిప్రాయపడుతున్నారు.

# లోయర్ ఆర్డర్‌లో బ్యాటింగ్..

## గతంలోనే కారణమేంటో చెప్పిన ధోనీ!



రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరుతో జరిగిన మ్యాచ్‌లో చెన్నై సూపర్ కింగ్స్ మాజీ కెప్టెన్ ఎంఎస్ ధోనీ 9వ స్థానంలో బ్యాటింగ్‌కు దిగాడు. దూకుడుగా ఆడిన అతడు 16 బంతుల్లోనే 30 పరుగులు చేసి అజేయంగా నిలిచాడు. అయితే, సీఎస్కేకు మాత్రం ఓటమి తప్పలేదు. దీంతో ధోనీ మరీ లోయర్ ఆర్డర్ దిగువన రావడంపై సోషల్ మీడియాతోపాటు మాజీ క్రికెటర్ల నుంచి కామెంట్లు వచ్చాయి. మ్యాచ్‌లో ముందొస్తే గెలిచే అవకాశాలు ఉండేవని అభిప్రాయం వ్యక్తంచేశారు. అయితే, ధోనీ ఇలా దిగువస్థాయిలో బ్యాటింగ్‌కు రావడానికి కారణమేంటో గతంలోనే ఓ ఇంటర్వ్యూలో వెల్లడించాడు. ఇప్పుడా వీడియోలు సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి. ఒకటి లేదా రెండు మ్యాచుల్లో ఓడినా సరే కుర్రాళ్లకు ఎక్కువ అవకాశం ఇవ్వడం ముఖ్యమనేది ధోనీ ఆలోచన అని తెలుస్తోంది. గత టీ20 ప్రపంచకప్ ముందు ఐపీఎల్ 2024 సీజన్‌లో జరిగిన సంగతి తెలిసిందే. అప్పుడు కూడా ధోనీ 8వ స్థానంలో బ్యాటింగ్‌కు వచ్చాడు.

### "సీఎస్కే ఆలోచనేంటి? ధోనీ కాస్త ముందు రావాల్సింది"

"నాకు అప్పుడు మోకాలి సమస్య ఉంది. గతేడాది నేను దానినుంచి బయటపడ్డా. ఐపీఎల్ 2024 సీజన్ తర్వాత టీ20 ప్రపంచకప్ జరిగింది. ఈ మెగా లీగ్‌లో రాణిస్తే ప్రపంచకప్ జట్టులో చోటు దక్కే అవకాశాలు ఎక్కువ. సీఎస్కే నుంచి రవీంద్ర జడేజా, శివమ్ దూబె పోటీలో ఉన్నారు. వారికి మరిన్ని అవకాశాలు ఇవ్వాలి. నేనేమీ జాతీయ జట్టు సెలక్షన్ రేసులో లేను. అందుకోసం పోటీపడటం లేదు. రవీంద్ర జడేజా, శివమ్ దూబె అద్భుతంగా ఆడారు. పొట్టి కప్ కోసం ప్రకటించిన జట్టుకు ఎంపికయ్యారు. మా ఫ్రాంచైజీ ప్లేయర్ల అవకాశాలను నాశనం చేసేది కాదు. ఆటగాళ్లను ప్రమోట్ చేసేందుకు చూస్తాం. ఎవరికివారు తమ పాత్రను పోషిస్తూ నాపై ఒత్తిడి తగ్గిస్తుంటే అంతకుమించి ఇంకేం కావాలి" అని ధోనీ వ్యాఖ్యానించాడు.

### ఇలాంటప్పుడు వచ్చుంటే..

"విరిగిపోని దానిని మళ్లీ అతికించడం ఎందుకు? బ్యాటర్లు మంచిగా పరుగులు చేస్తున్నప్పుడు సమస్య ఏముంటుంది. ఒకటీ, రెండు మ్యాచుల్లో ఫలితం అనుకూలంగా రాకపోయినా.. కంగారుపడాల్సిన అవసరం లేదు. ప్రతిసారీ ఇలాగే జరిగితే మాత్రం నా ఆలోచనల్లో మార్పు రావచ్చు. అంతా బాగున్నప్పుడు అలాగే కొనసాగించాలి" అని ధోనీ వ్యాఖ్యానించాడు. ఇప్పుడు బెంగళూరుతో మ్యాచ్‌లో కష్టాల్లో ఉన్నప్పుడు ధోనీ కాస్త ముందుగా బ్యాటింగ్‌కు వచ్చుంటే బాగుండేదని క్రికెట్ విశ్లేషకులు సూచించారు. తొలి మ్యాచ్‌లోనూ (ముంబయితో) ఎనిమిదో స్థానంలో బ్యాటింగ్‌కు దిగాడు. ఈ సీజన్ తర్వాత రిటైర్‌మెంట్ తీసుకుంటాడనే వ్యాఖ్యలు వినిపిస్తున్న వేళ.. సీఎస్కేను మానసికంగా సిద్ధం చేసేందుకు ధోనీ ఇలాంటి ప్రణాళికలు రూపొందించినట్లు క్రీడా పండితులు చెబుతున్న మాట.

# మీ ఆటతీరు అవుట్‌డేటెడ్ అయిందా?

## విలేఖరి ప్రశ్నకు ఫ్లెమింగ్ అసహనం!



తొలి సీజన్ (2008) తర్వాత చెన్నై సూపర్ కింగ్స్‌కు చెపాక్ వేదికగా రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు చేతిలో ఓటమి ఎదురైంది. ఐపీఎల్ 2025 సీజన్‌లో తొలి పరాజయం. ఈ క్రమంలో సీఎస్కే కోచ్ స్టీఫెన్ ఫ్లెమింగ్‌కు ఎదురైన ప్రశ్నకు కాస్త ఆగ్రహం తెప్పించింది. చెన్నై బ్రాండ్ క్రికెట్ పాతబడిందనే వాదనను ఫ్లెమింగ్ కొట్టిపడేశాడు.

రిపోర్టర్: తొలి మ్యాచ్‌లో 156 పరుగుల టార్గెట్‌ను 20వ ఓవర్ వరకూ తీసుకెళ్లారు. ఇప్పుడు 146 పరుగులే చేయగలిగారు. ఇది మీరు క్రికెట్ ఆడే విధానమని తెలుసు. కానీ, ఇది అవుట్‌డేట్ (పాతబడటం) అయిందని అనిపించడం లేదా?

ఫ్లెమింగ్: మా క్రికెట్ ఆడే తీరుపై మీ ఉద్దేశం ఏంటి? మీరు ఫైర్‌పవర్ గురించి మాట్లాడారు. మన దగ్గర ఫైర్ పవర్ అంతా ఉంది. మీ ప్రశ్న ఏంటో అర్థం కావడం లేదు. ఎందుకంటే మేం తొలి బంతి నుంచే స్వింగ్ చేయలేదు. అలాగే అదృష్టం కూడా కలిసి రావాలి. అయితే, చివరికి విజేతగా ఎవరు నిలుస్తారనేది చూడాలి. మాది పాజిటివ్ బ్రాండ్ ఆఫ్ క్రికెట్. మమ్మల్ని తక్కువగా అంచనా వేయకండి.

రిపోర్టర్: నేను మిమ్మల్ని తక్కువగా అంచనా వేయడం లేదు.

ఫ్లెమింగ్: మీరు అడిగింది సిల్లీగా అనిపిస్తోంది.

### సొంత మైదానం అడ్వాంటేజ్‌పై..

"గత కొన్నేళ్లుగా నేను చెపాక్ స్టేడియం గురించి చెబుతూనే ఉన్నా. ఇక్కడ హోం అడ్వాంటేజ్ అనేదే ఉండదు. గతంలో ఇతర వేదికల్లో జరిగిన మ్యాచుల్లోనూ విజేతగా నిలిచాం. ప్రతి రోజూ ఇక్కడ మాకు కొత్త సవాలే. పిచ్‌ను అర్థం చేసుకొని సరైన జట్టును బరిలోకి దింపాల్సి ఉంది. కొన్నిసార్లు సరిగ్గా అంచనా వేయలేకపోవచ్చు" అని ఫ్లెమింగ్ వెల్లడించాడు.

# 'ఆ హీరో రికార్డ్ .. ఐపీఎల్‌లో బద్దలవుతుందా?



ఇండియన్ ప్రీమియర్ లీగ్‌లో రికార్డులకు కొదవేలేదు. కొన్నింటిని బద్దలు కొడితే.. మరికొన్నింటి వైపు కనీసం వెళ్లడమూ కష్టమే. ఇలాంటి జాబితాలో 'సిక్సుల' రికార్డూ ఒకటి. మరి ఈ జాబితాలో ఎవరు ఉన్నారు? ఆ రేసులో నిలిచిందెవరు?

ఐపీఎల్‌లో బ్యాటర్ల దూకుడు తెలిసిందే. బౌండరీలతో విరుచుకుపడటం సహజమే. స్టాండ్స్ ఆవల బంతిని పంపించేందుకు బ్యాటర్లు ఆసక్తి చూపిస్తారు. 'కొడితే సిక్స్ కొట్టాలిరా' అన్నట్లుగా మోత మోగించే ఐపీఎల్‌లో యూనివర్సల్ బాస్ క్రిస్ గేల్ అత్యధిక సిక్స్‌లు బాదిన బ్యాటర్. అతడు 142 మ్యాచుల్లో 357 సిక్స్‌లు కొట్టాడు. ఐపీఎల్‌లో ఇదే బెస్ట్ రికార్డు.

మరి క్రిస్ గేల్ 'సిక్స్'ల ఘనతను సాధించాలంటే ముగ్గురికే అవకాశం ఉంది. అదీనూ భారత్‌కు చెందిన వారే కావడం గమనార్హం. హిట్‌మ్యాన్ రోహిత్ శర్మ (280), విరాట్ కోహ్లీ (276), ఎంఎస్ ధోనీ (254) మాత్రమే రేసులో నిలిచారు. గేల్‌ను రోహిత్ (%=శీష్ట్రఛ్ వాష్ట్రుతీఞు%) అధిగమించాలంటే ఇంకా 78 సిక్స్‌లు బాదాలి. అలా జరగాలంటే ఇప్పుడీ సీజన్‌తోపాటు కనీసం మరో రెండు ఎడిషన్లు ఆడితేనే సాధ్యమనేది క్రికెట్ విశ్లేషకుల మాట.

# ఈసారి హార్దిక్‌ను హేళన చేయరనుకుంటున్నా: మహేల



ఐపీఎల్ 2024 సీజన్ ముంబయి ఇండియన్స్‌కు పెద్ద పీడకల. ఆ జట్టు ప్రదర్శనే కాకుండా.. కెప్టెన్‌గా వచ్చిన హార్దిక్ పాండ్యపై ఫ్యాన్స్ తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. ప్రతి మ్యాచ్ సమయంలో హేళన చేశారు. ఆ తర్వాత భారత్ టీ20 ప్రపంచకప్, ఛాంపియన్స్ ట్రోఫీ గెలవడంలో హార్దిక్ పాండ్య కీలకమైన ఆల్‌రౌండ్ పాత్ర పోషించాడు. దీంతో అతడిపై అభిమానుల్లో మునుపటి ఆగ్రహం తగ్గిందనేది క్రికెట్ విశ్లేషకుల మాట. ఇదే అభిప్రాయాన్ని ముంబయి ఇండియన్స్ కోచ్ మహేల జయవర్ధనె వెల్లడించాడు. గతేడాది స్లో ఓవర్ రేట్ కారణంగా పాండ్య ఈ సీజన్ తొలి మ్యాచ్‌లో ఆడని సంగతి తెలిసిందే. చెన్నైతో మ్యాచ్‌కు సూర్యకుమార్ యాదవ్ సారథిగా వ్యవహరించాడు. ఇప్పుడు తన పాత జట్టు గుజరాత్ టైటాన్స్‌తో తలపడేందుకు హార్దిక్ సిద్ధమవుతున్నాడు.

### టీ20 వరల్డ్‌కప్ 2024 ఆఖరిదని నాకు తెలుసు: రోహిత్

"క్రికెట్‌లో ఇలాంటివన్నీ సహజమే. అభిమానులు తమకు ఇష్టమైన వాటి గురించి స్పందించడం మామూలే. భావోద్వేగాలన్నీ ఆటలో భాగమే. ఇప్పుడు వాటన్నింటి నుంచి బయటకొచ్చి ముందుకుసాగుతున్నాం. ఆటపై హార్దిక్ విధేయత అందరికీ తెలిసిందే. గత 12 నెలల్లో అతడు చేసిన దానికి ప్రతిఒక్కరూ ఫిదా కావాల్సిందే. అద్భుత విజయాలను అందించాడు. గతేడాది మాదిరిగా ఈసారి ఎవరూ అతడిని అవహేళన చేయరని భావిస్తున్నా. ప్రతిఒక్కరూ పాండ్య ఆటను ఆస్వాదిస్తారనుకుంటున్నా" అని మహేల వెల్లడించాడు.

### బుమ్రా రిటర్న్‌పై..

"ముంబయి జట్టులో ప్రతిఒక్కరూ ఉత్సాహంగా ఉన్నారు. తమ అవకాశం కోసం ఎదురుచూస్తున్నారు. జస్‌ప్రీత్ బుమ్రా ఎప్పుడు వస్తాడనేది ఇప్పుడే చెప్పలేం. గతంలోనే అతడి ఫిట్‌నెస్‌పై అప్‌డేట్ ఇచ్చా. రోజూ గమనిస్తూనే ఉన్నాం. అంతా బాగానే ఉంది కానీ, రిటర్న్‌పై ఎన్‌సీఏ నుంచి మాకు ఎలాంటి టైమ్‌లైన్ రాలేదు. అందుకోసమే మేం వేచి ఉన్నాం" అని మంబయి కోచ్ స్పష్టంచేశాడు. ఆసీస్‌తో గత బోర్డర్ - గావస్కర్ ట్రోఫీ చివరి టెస్టు సందర్భంగా బుమ్రా వెన్ను నొప్పి తిరగబెట్టింది. అప్పట్నుంచి బీసీసీఐ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్‌లోనే ఉంటున్నాడు. వచ్చే వారం ముంబయితో కలిసే అవకాశం ఉందని తెలుస్తోంది.

# 50 పరుగులేగా.. భారీ మార్జిన్‌తో ఓడలేదు

## రుతురాజ్ గైక్వాడ్



చెపాక్‌లో తిరుగులేని చెన్నై సూపర్ కింగ్స్‌కు రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు షాక్ ఇచ్చింది. ఐపీఎల్ 2025 సీజన్‌లో సీఎస్కేకు మొదటి ఓటమి ఎదురైంది. మరోవైపు ఆర్సీబీ వరుసగా రెండు విజయాలు సాధించి పాయింట్ల పట్టికలో అగ్రస్థానానికి చేరుకుంది. అయితే, ఈ ఓటమిపై తాము ఎలాంటి ఆందోళనకు గురి కావడం లేదని చెన్నై కెప్టెన్ రుతురాజ్ గైక్వాడ్ వ్యాఖ్యానించాడు. ఇది పెద్ద మార్జిన్ కూడా కాదని పేర్కొన్నాడు.

"ఈ పిచ్‌పై ఆర్సీబీని 170 పరుగులకే పరిమితం చేస్తామనుకున్నాం. ఇక్కడ బ్యాటింగ్ చేయడం చాలా కష్టం. ఫీల్డింగ్‌లోనూ మాకు కలిసిరాలేదు. 170 పరుగుల లక్ష్యం ఛేదించాల్సి వచ్చినప్పుడు పరిస్థితి వేరుగా ఉంటుంది. కానీ మేం అదనంగా 20 పరుగులు ఇచ్చాం. అప్పుడు ఛేదన ఇంకాస్త కఠినంగా మారుతుంది. బంతి పాతబడిన కొద్దీ ఆడటం ఇబ్బందికరమే. పవర్‌ప్లేలోనూ దూకుడుగా ఆడాల్సింది. కానీ, కొత్త బంతిని ఎదుర్కోవడం కష్టమైంది. ఇలా జరగడానికి కారణమేంటో తెలియదు. నా షాట్ల ఎంపికలో తప్పులేదు. కొన్నిసార్లు కలిసిరాదు. అయినా మేం 50 పరుగుల తేడాతోనే ఓడాం. ఇదేమీ భారీ మార్జిన్ కాదు. క్యాచ్‌లను డ్రాప్ చేయడం.. ఆ తర్వాత సిక్స్ లేదా ఫోర్ కొట్టడంతో మా బౌలర్లపై కాస్త ఒత్తిడి పెరిగింది. బ్యాటింగ్, బౌలింగ్ విభాగాల్లో మాకు కలిసిరాని రోజున ఫలితం అనుకూలంగా రాలేదు. తర్వాత మ్యాచ్ కోసం మళ్లీ సిద్ధమవుతాం. గువాహటి వేదికగా మ్యాచ్ జరగనుంది. ఐపీఎల్‌లో ఫీల్డింగ్ అత్యంత కీలకం. ఈ విషయంలో మేం మరింత మెరుగవుతాం" అని రుతురాజ్ వెల్లడించాడు.

### మా టార్గెట్ అదే: రజత్ పటీదార్

"ఈ పిచ్‌పై మేం నిర్దేశించిన లక్ష్యం సరిపోతుంది. బంతి వేగంలో చాలా తేడా ఉంది. బ్యాటింగ్ చేయడం చాలా కష్టం. చెపాక్‌లో చెన్నై సూపర్ కింగ్స్‌తో ఆడటం ఎప్పుడూ స్పెషలే. ఇక్కడ ఆ జట్టుకు ఫ్యాన్స్ ఫాలోయింగ్ ఎక్కువ. కనీసం 200 పరుగుల టార్గెట్ ఉంచాలని లక్ష్యంగా పెట్టుకున్నాం. కాస్త దగ్గరగా వచ్చాం. జోష్ హేజిల్ వుడ్ స్పెల్‌లో వికెట్లు తీయడం మాకు కలిసొచ్చింది. యశ్ కూడా కీలక సమయంలో వికెట్లు పడగొట్టడంతో మా పని తేలికైంది" అని ఆర్సీబీ కెప్టెన్ రజత్ పటీదార్ వెల్లడించాడు. హాఫ్ సెంచరీ సాధించిన రజత్‌కు ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డు దక్కింది.

CINIMA NEWS
https://epaper.teluguraastram.com
తెలుగురాష్ట్రం దినపత్రిక



# కలర్ ఫుల్ గ్లామర్ తో అనసూయ
# హీటెక్కించే లుక్స్

టెలివిజన్ యాంకర్ గా కెరీర్ స్టార్ట్ చేసి, 'రంగస్థలం'లో రంగమ్మత్తగా తెలుగు ప్రేక్షకుల మనసు దోచిన అనసూయ భరద్వాజ ఇప్పుడు వెబ్ సిరీస్‌ల నుంచి పెద్ద సినిమాల వరకూ తనదైన ముద్ర వేసుకుంటోంది. బుల్లితెరపై ఎప్పటికప్పుడు ట్రెండింగ్ లుక్స్‌తో ఆకట్టుకుంటూ, సోషల్ మీడియాలో ఓ ప్రత్యేకమైన ఫ్యాన్ బేస్‌ను కాపాడుకుంటోంది. తాజాగా స్టార్ మా ఛానెల్‌లో ప్రారంభమైన 'కిరాక్ బాయ్స్ ఖిలాడీ గాల్స్ 2' షోలో ఆమె స్టైలిష్ హోస్టింగ్ అందరినీ ఆశ్చర్యపరిచింది. ఈ ప్రోమోకి సంబంధించిన ఫోటోషూట్‌లో అనసూయ వేసిన డ్రెస్సింగ్ స్టైల్ ఇప్పుడు నెట్టింట హాట్ టాపిక్ అవుతోంది. పింక్ వెల్వెట్ టాప్‌తో కలర్‌ఫుల్ సీక్విన్స్ స్కర్ట్ వేసుకుని కెమెరాకు ఇచ్చిన పోజులు ఒక ఫ్యాషన్ మ్యాగజైన్ కవర్‌కి తగ్గట్టే కనిపిస్తున్నాయి. టైగర్ స్ట్రైప్స్‌లా ఉండే కాంబినేషన్ కలర్స్ ఆమె లుక్‌కి మరింత స్టైలిష్ టచ్ ఇచ్చాయి. స్కర్ట్‌లోని లెగ్స్ అందాలను మరింత గ్లామరస్‌గా మార్చింది. పింక్ షేడ్స్‌తో చేసిన మెటాలిక్ ఐలైనర్, గ్లాసీ లిప్‌స్టిక్‌తో అనసూయ ఫేస్ ఎక్స్‌ప్రెషన్స్ మరింత ఎఫెక్టివ్‌గా కనిపించాయి. వివిధ కోణాల్లో తీసిన ఫోటోలు ఆమె స్టైలింగ్ టాలెంట్‌కు నిదర్శనంగా నిలుస్తున్నాయి. పింక్, ఎల్లో, బ్లూ, బ్లాక్ కలర్స్ మిక్స్ చేసిన డిజైనర్ అవుట్‌ఫిట్ హాలీవుడ్ స్టైల్‌లో ఉండగా, వాటికి మ్యాచింగ్‌గా ఎల్లో హీల్స్ వేసుకుంది. వెన్నెలలో మెరిసేలా డిజైన్ చేసిన ఈ డ్రెస్‌తో అనసూయ ఫోటోషూట్ ఎక్కడ చూసినా క్లిక్ అవుతుంది. ఇన్‌స్టాగ్రామ్‌లో షేర్ చేసిన వెంటనే నెటిజన్ల నుంచి కామెంట్ల వర్షం కురుస్తోంది. కేవలం డ్రెస్‌తోనే కాదు, అనసూయ సెల్ఫ్ కాన్ఫిడెన్స్, కెమెరా ముందున్న హావభావాలు ఆమె ఫోటోషూట్‌కు ప్రాణం పోసాయి. ఎక్కడ చూసినా స్క్రీన్ మీద డిఫరెంట్‌గా కనిపించాలనే ఆలోచనతోనే ఇలా ట్రై చేస్తున్నానని అనసూయ చెబుతోంది. 'కిరాక్ బాయ్స్ ఖిలాడీ గాల్స్ 2' లాంటి యూత్ షోలలో ఇలా స్టైలిష్ లుక్స్‌లో రావడం వల్లే ఆడియెన్స్ కనెక్ట్ అవుతున్నారని భావిస్తున్నారు.

# గార్జియస్ గ్లోలో వేదికా..
# బ్లూ గౌన్‌లో స్టన్నింగ్ లుక్! వేదికా...



తెలుగు, తమిళ, కన్నడ, మలయాళ భాషల్లో తనదైన ముద్ర వేసుకున్న మల్టీలాంగ్వేజ్ హీరోయిన్. 'విజయదశమి' సినిమాతో తెలుగులో అడుగుపెట్టిన వేదికా, తర్వాత 'బాణం', 'శివలింగ', వంటి చిత్రాల్లో నటించి మంచి గుర్తింపు తెచ్చుకుంది. కేవలం గ్లామర్‌కే పరిమితమవకుండా, నటనకూ సమాన ప్రాధాన్యం ఇచ్చే పాత్రలు ఎంచుకుంటూ ప్రేక్షకుల మనసు దోచుకుంది. / సినిమాలకంటే ఎక్కువగా ఫ్యాషన్ ఫోటోషూట్లు, సోషల్ మీడియా స్టైల్ పోస్ట్‌లతోనే వేదికా తరచూ ట్రెండింగ్‌లో నిలుస్తోంది. లేటెస్ట్ గా వేదికా చేసిన ఈ బ్లూ డిజైనర్ గౌన్ ఫోటోషూట్ సోషల్ మీడియాలో హీట్ పెంచుతోంది. ఫుల్ స్టైలిష్ అవుట్‌ఫిట్‌లో వేదికా సిగ్నేచర్ అటిట్యూడ్‌తో పోజులిస్తూ, యూత్‌ను ఫిదా చేస్తోంది. ఈ డ్రెస్ అద్దంగా కనిపించేలా మలిచిన నీలి మడతల డిజైన్‌తో ప్రత్యేకంగా ఆకట్టుకుంటోంది. హీల్స్‌తో ఆమె స్టైల్ మరింత స్టన్నింగ్‌గా ఉంది. మేకప్ విషయానికి వస్తే టోన్, గ్లోయింగ్ ఫినిష్, లైట్ మాస్కారా ఐలుక్స్‌తో ఆమె అందం రెండు రెట్లు పెరిగింది. సింపుల్ హేర్‌స్టైల్ ఆమె లుక్కుని బ్యాలెన్స్ చేస్తుండగా, ఈ ఫోటోషూట్‌లో ఆమె ఎక్స్‌ప్రెషన్స్ ఫుల్ ఆన్ ఫ్యాషన్ మూడ్‌లో ఉన్నాయి. కెమెరా ముందే కాదు... సోషల్ మీడియాలో కూడా వేదికా తన ఈ లుక్‌తో ట్రెండ్ సెట్ చేస్తోంది. ఫ్యాషన్ విషయానికి వస్తే వేదికా ఎప్పుడూ ముందుండే ట్రెండ్స్ ఫాలో అవుతుంది. వాస్తవానికి ఈ లుక్ ఆమె సొంత స్టైల్‌కు కాస్త డిఫరెంట్ అయినా... ఇది ఆమె ప్రయోగానికి ఓ బ్యూటిఫుల్ ఎగ్జాంపుల్‌గా నిలిచింది. యూత్ నుంచి సెలెబ్రిటీ స్టైలిస్టుల వరకూ ఈ లుక్‌పై పాజిటివ్ కామెంట్స్ వచ్చాయి. వేదికా ప్రస్తుతం కొన్ని సౌత్ ప్రాజెక్ట్స్‌తో బిజీగా ఉండగా, బాలీవుడ్ వైపు కూడా అవకాశాల కోసం చూస్తోంది. ఇకపోతే, ఈ బ్లూ గౌన్ లుక్‌తో మళ్ళీ ఫ్యాషన్ ఐకాన్‌గా తన రేంజ్‌ను పెంచుకుంది.


## రెండు రోజుల్లోనే వందకోట్లు రాబట్టిన
# మోహన్‌లాల్ ఎంపురాన్ మూవీ



ఇంటర్నెట్ డెస్క్ : మార్చి 27వ తేదీన లూసిఫర్ సీక్వెల్ మూవీ ఎల్ ఎంపురాన్ మూవీ విడుదలైంది. ఈ చిత్రంలో మోహన్‌లాల్, పృథ్వీరాజ్ సుకుమారన్‌లు నటించారు. ఈ చిత్రాన్ని 140 కోట్లతో నిర్మిస్తే.. విడుదలైన రెండు రోజుల్లోనే వంద కోట్లను రాబట్టింది. 48 గంటల్లోపు ప్రపంచవ్యాప్తంగా వంద కోట్లను అధిగమించి సినిమా చరిత్రలోనే కొత్త రికార్డు నెలకొల్పిందని హీరో మోహన్‌లాల్ సామాజిక మాధ్యమం ఎక్స్ పోస్టులో పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఈ సినిమా విజయంలో భాగమైనందుకు అందరికీ మోహన్‌లాల్ హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. కాగా, ఈ చిత్రాన్ని భారీ బడ్జెట్ 140 కోట్లతో లైకా ప్రొడక్షన్స్ నిర్మించింది. ఈ చిత్రాన్ని హీరో పృథ్వీరాజ్ సుకుమారన్ తెరకెక్కించారు. గతంలో విడుదలైన లూసిఫర్ మూవీ కూడా భారీ కలెక్షన్లు రాబట్టింది. ఈ సినిమాకు సీక్వెల్‌గా పొలిటికల్ డ్రామాగా తెరెక్కించిన ఎల్ ఎంపురాన్ మూవీ ప్రేక్షకాదరణ పొందుతోంది.

# నూకాంబికను దర్శించుకున్న హాస్యనటుడు జెన్నీ

మండలంలోని చింతలూరు నూకాంబికా అమ్మవారిని ప్రముఖ సినీ నటుడు, రచయిత, మూకాభినయ కళాకారుడు పోలాప్రగడ జనార్ధన్ రావు (జెన్నీ) శనివారం దర్శించుకున్నారు. అమలాపురంలో జరుగుతున్న ఒక సినిమా షుటింగ్ కు వచ్చిన ఆయన తన అమ్మమ్మ గారి ఊరు అయిన చింతలూరు వచ్చి ఉత్తర ముఖ వేంకటేశ్వరస్వామివారిని, నూకలమ్మ అమ్మవారి ఆలయాలను దర్శించుకున్నారు. ఆయనకు దేవస్థానం ఈవో ఉండవల్లి వీర్రాజు చౌదరి, చింతలూరు ఫణీంద్ర కుమార్, ఉత్సవ కమిటీ అధ్యక్షులు గన్ని వెంకట్రావు, శ్రీమన్నారాయణ తదితరులు సాదర స్వాగతం పలికారు. అమ్మవారిని దర్శించుకున్న అనంతరం జెన్నీ మీడియాతో మాట్లాడుతూ తన చిన్ననాటి సంగతులను గుర్తు చేసుకున్నారు. ఒకప్పుడు ఊరు చివరగా ఉన్న అమ్మవారి ఆలయం ఇప్పుడు ఎంతో అభివృద్ధి చెందిందని సంతోషం వ్యక్తం చేశారు. ప్రజల సహకారంతో అమ్మవారి ఆలయం దినదినాభివృద్ధి చెందడం శుభపరిణామం అన్నారు. దేవాలయంలో జరుగుతున్న అభివృద్ధి పనులకు యాత్రికులు సహకారం అందించాలని, నూకాలమ్మ ఆలయం మరింతగా అభివృద్ధి చెందాలని ఆకాంక్ష వ్యక్తం చేశారు. కార్యక్రమంలో సతీష్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



# రిలేషన్‌షిప్‌లో లేనప్పుడే..
# మరింత ఆనందంగా ఉన్నా ': తమన్నా



ముంబయి : " రిలేషన్‌షిప్‌లో లేనప్పుడే మరింత ఆనందంగా ఉన్నా%ొ% భాగస్వామి ఎంపికలో జాగ్రత్త అవసరం " అని హీరోయిన్ తమన్నా పేర్కొన్నారు. తమన్నా, విజయ్ వర్మల ప్రేమ కథ ఇప్పుడు బ్రేకప్ వార్తలతో హాట్ టాపిక్‌గా మారింది. 'లస్ట్ స్టోరీస్ 2' ద్వారా పరిచయమైన ఈ జంట ప్రేమలో పడ్డారు. దాదాపు రెండేళ్లుగా ప్రేమలో ఉన్న వీరిద్దరూ ఇటీవల విడిపోయారనే వార్తలు సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి. ఈ నేపథ్యంలో విజయ్ వర్మ తన రిలేషన్‌షిప్‌పై ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. " ఒక రిలేషన్‌షిప్‌ను ఐస్‌క్రీమ్‌లా ఆస్వాదించాలి. అందులో వచ్చే ప్రతి అనుభూతిని స్వీకరించాలి. సంతోషం, బాధ, కోపం, చిరాకు%ొ% ఇవన్నీ సహజమే. వాటిని అంగీకరించి ముందుకు సాగాలి " అని అన్నారు. ఇదే సమయంలో తమన్నా కూడా ప్రేమపై తన అభిప్రాయాన్ని వ్యక్తపరిచారు. " నిజమైన ప్రేమను నమ్ముతా.. దానిని వ్యాపార లావాదేవీలా మార్చినప్పుడే సమస్యలు మొదలవుతాయి. రిలేషన్‌షిప్‌లో లేనప్పుడే నేను మరింత ఆనందంగా ఉన్నా.. భాగస్వామి ఎంపికలో జాగ్రత్త అవసరం " అని సూచించారు. అయితే తమన్నా, విజయ్ వర్మ విడిపోతున్నారంటూ .. ఇప్పటివరకు ఎలాంటి అధికారిక ప్రకటన వెలువడలేదు.

TELUGU RASTRAM . Printed, Published and Owned by A.RAJASEKHAR. Printed at Ajay Sri Printers, D.No. 4/151, Aithabathulavari centre, S.Yanam, Uppalaguptam Mandal, Dr B.R. ambedkar konaseema Dist, A.P Published at D.No. 4-151, Aithabathulavari Centre, S.Yanam, Uppalaguptam Mandal, Dr B.R. ambedkar konaseema Dist, A.P. Editor: A.RAJASEKHAR, . RNI NO. APTEL/2016/66202, email: telugurastram2016@gmail.com, Phone No. 8074368339